
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 230 విశాఖపట్నం, 25 జూన్ 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఏపీలో కొత్తగా మరో 13 (ఉప) జిల్లాలు




ఏపీలో గతేడాది కొత్త జిల్లాల్ని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఇవాళ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఏపీ విభజన సందర్భంగా రాష్ట్రంలో 13 జిల్లాలుగా ఉండగా.. ఆ తర్వాత ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లాగా మారుస్తామన్న వైసీపీ హామీ మేరకు ప్రభుత్వం జిల్లాల విభజన చేపట్టింది. దీంతో జిల్లాల సంఖ్య 26కు పెరిగింది. ఇప్పుడు ఇదే క్రమంలో ప్రభుత్వం మరోసారి జిల్లాల్ని విభజిస్తూ నిర్ణయం తీసుకుంది.

ఏపీలో ప్రభుత్వంచేపట్టిన సమగ్ర భూసర్వే అనంతరం పాలనతో పాటు రిజిస్ట్రేషన్లు, ఇతర ప్రభుత్వ నిర్ణయాలు వేగంగా అమలయ్యే విధంగా ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న జిల్లాల్లోనే ఉప జిల్లాల్ని ఏర్పాటు చేస్తూ ఇవాళ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం కొన్ని జిల్లాల్లో ఉప జిల్లాలు ఏర్పాటయ్యాయి. తాజా నోటిఫికేషన్

(మిగతా 2లో)

### కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులతో

## బిజెపి ఎంపీ జీవీఎల్ భేటీ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక కణితి రోడ్ లైన్స్ క్లబ్ లో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ లబ్దిదారుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్య సభ ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవిఎల్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ద్వారా ఐదు లక్షల ఆరోగ్య బరోసా ,ఈశ్రమ్ కార్డుల ద్వారా అసంఘటిత కార్మికులకు భరోస,పేదలకు ఇల్లు ,ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ,కరోనా సమయంలో ఉచితంగా టీకాలు ,ప్రతి ఒక్కరికి ఉచిత బియ్యం, ప్రతి ఇంటికి నీటి కొళాయి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ ఇస్తుంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తన స్టిక్కర్ వేసుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు ఎంపీ జీవీఎల్ గారి సమక్షంలో ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవనకొండ కృష్ణరాజు ,శశిధరన్ పిల్లై,లలిత ,మండల అధ్యక్షులు

(మిగతా 2లో)

## ఏపీ రాజకీయాలు డబ్బింగ్ సినిమాగా మారాయి : సోము వీర్రాజు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు డబ్బింగ్ సినిమాగా మారాయని ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు ఆరోపించారు. కేంద్ర పథకాలకు పేరు మార్చి నాడు-నేడు అంటూ స్టిక్కర్లు వేస్తున్నారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు డబ్బింగ్ సినిమాగా మారాయని ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు ఆరోపించారు. కేంద్ర పథకాలకు పేరు మార్చి నాడు-నేడు అంటూ స్టిక్కర్లు వేస్తున్నారని విమర్శించారు. ప్రజల్లోకి వెళ్లేందుకు తాము చేపట్టిన కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందని సోము వీర్రాజు తెలిపారు. రాష్ట్రంలో కమలం వికసిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తన పేరు చెప్పుకుంటూ దుర్వినియోగానికి పాల్పడుతోందని



సోము వీర్రాజు విమర్శించారు. ప్రధాని మోదీ బాధ్యతలు చేపట్టి తొమ్మిదేళ్లు పూర్తైన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. మోదీ పాలనపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని సోము వీర్రాజు తెలిపారు.

**బీజేపీ- టీడీపీ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు..**

బీజేపీ- టీడీపీ సంబంధాలపై ప్రశ్నలకు సోము వీర్రాజు సమాధానం దాటవేశారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్టు చంద్రబాబు ఎక్కడైనా చెప్పారా అని ఎదురు ప్రశ్నించారు. ప్రస్తుతం పరిణామాలు మారాయని, ముస్ముందు ఇంకా మారుతాయని సోము వీర్రాజు అన్నారు.

కాగా, చంద్రబాబు.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అనంతరం.. ఏపీ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అంతకుముందు వేరు.. భేటీ తర్వాత వేరు అన్నట్లు ఇటు టీడీపీ.. అటు బీజేపీ వైఖరిలో మార్పు రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## నృసింహ స్వామి అవతారంలో జగన్నాథుడు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగన్నాధ స్వామి శనివారం నృసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జగన్నాధ రథ యాత్ర ఉత్సవాలలో భాగంగా టర్నర్ సత్రం అవరణలో రోజు కొక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పలు

(మిగతా 2లో)

## అమెరికా, భారత్ సంబంధాలు

### ప్రపంచానికి అత్యంతముఖ్యమైనవి : జోబైడెన్



భారత ప్రధాని నరేంద్ర మోదీకి వైట్‌హౌస్‌కు ఘన స్వాగతం పలికిన తర్వాత మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ "అమెరికా, భారత్ సంబంధాలు ప్రపంచానికి అత్యంత ముఖ్యమైనవి" అన్నారు.

ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారతదేశంతో ఉన్న స్నేహ సంబంధాల గురించి మాట్లాడిన బైడెన్ "చరిత్రలో మా బంధం అత్యంత బలమైనది, ఒకరికొకరు దగ్గరయ్యాం, ఇద్దరం డైనమిక్‌గా ఉన్నాం" అని అన్నారు.

ఈ విషయంలో బైడెన్ మరీ అతిశయోక్తిగా ఏమీ మాట్లాడలేదని అమెరికా సంస్థ 'ది విల్సన్ సెంటర్'కు చెందిన మైఖేల్ కుగెల్‌మాన్ అన్నారు.

(మిగతా 2లో)

## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అభిరుచుల సాధన కోసం కృషి చేస్తూ దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'యువ ఉత్సవ్ 2023' వేడుకలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచ ప్రాణాలు (ఐదు సంకల్పాలు) అనుసరించడం ద్వారా 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచ ప్రాణాలు 2047 నాటికి యువతకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెఎవై), ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు వంటివి పేదల జీవన నాణ్యత మెరుగుపడేందుకు సహాయకారిగా నిలిచాయన్నారు. కోవిడ్ సమయంలో ఆహార భద్రతా సంకేమ పథకం దిగువ శ్రేణి

(మిగతా 2లో)


## హర్యానా సీఎంకు స్వాత్మానందేంద్ర ఆహ్వానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి శనివారం చండీగఢ్‌లో పర్యటించారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, గవర్నరు బండారు దత్తాత్రేయ, పంజాబ్ గవర్నరు భన్వర్‌లాల్ పురోహిత్‌లను కలిసారు. వచ్చే నెల(జూలై) 3వ తేదీ నుండి రిషికేష్‌లో చేపడుతున్న చాతుర్మాస్య దీక్ష ఆహ్వాన పత్రికను వారికి అందజేసారు. సెప్టెంబరు 29వ తేదీ వరకు దీక్ష కొనసాగుతుందని, దీక్షా కాలంలో విశాఖ శ్రీ శారదాపీఠం రిషికేష్ ఆశ్రమాన్ని సందర్శించాలని కోరారు. గతంలో విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించిన హర్యానా సీఎం ఖట్టర్ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. లోకకళ్యాణం కోసం చాతుర్మాస్య దీక్షను తపస్సులా చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మహాభారతంలోని ముఖ్య ఘట్టాలతో కూడిన విగ్రహాలతో ప్రత్యేక ప్రదర్శన శాలను హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వివరించారు. పంజాబ్ ప్రభుత్వం

(మిగతా 2లో)

## మోదీకి విజయసాయిరెడ్డి ప్రశంస



వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ట్విట్టర్ వేదికగా అనేక విషయాల పైన తనదైన పోస్టులు పెడుతున్నారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేస్తూనే, మరోవైపు ఏపీలో నిరు పేద ప్రజలకు అందిస్తున్న అనేక పథకాలపైన తనదైన శైలి లో పోస్ట్ చేస్తున్నారు.


మణిపూర్ అల్లర్ల పైన, ప్రస్తుతం యూఎస్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ తో భేటీ పైన కూడా ఆసక్తికర పోస్ట్ లు చేస్తున్నారు. ఉదయం నుంచి వరుస ట్వీట్లు చేస్తున్న వైసీపీ ఎంపీ విజ యసాయి రెడ్డి, అమెరికా పర్యటనలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ పై భారత ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.

ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయం నూటికి నూరుశాతం నిజమని విజయ్ సాయి రెడ్డి అన్నారు. AI అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అయినా కావచ్చు అమెరికా ఇండియా మధ్య బంధాలు అయినా కావచ్చు అంటూ ఆయన పేర్కొన్నారు. ప్రపంచ భవిష్యత్తు అంతా AI పైనే ఆధారపడి ఉందని పేర్కొన్న ఎంపీ విజయసాయిరెడ్డి ఇద్దరు గొప్ప నాయకులను ఒకేచోట చూడడం హర్షణీయమని ట్వీట్ చేసారు.

అంతేకాదు ఈరోజు ఢిల్లీలో మణిపూర్ హింస పై అఖిలపక్ష సమావేశం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పాల్గొంటారని తాము ప్రధానమంత్రికి మద్దతు అందిస్తున్నామని తెలిపారు. మణిపూర్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం కోసం, అంతర్గత భద్రతా సమస్యలను అధిగమించడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా ప్రయత్నాలు చేస్తున్నారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ట్వీట్ చేసిన విజయసాయిరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం 1.6 కోట్లు కవర్ చేస్తుందని తెలిపారు. ఏపీలోని ప్రతి వ్యక్తి ప్రభుత్వంలో దేనికైనా అర్హులని నిర్ధారించడానికి ఏపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వచ్చి వారి పేర్ల నమోదు నుండి నుండి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందించే వరకూ పనిచేస్తుందని వైసీపీ ఎంపీ విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు.

## మాడుగులలో వైసీపీలోకి చేరికలు



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** మండలంలోని పోతనపూడి అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి జనసేన నాయకులు వడ్డీ రాము, చొప్ప గడ్డి త్రిమూర్తులు, బంటు చందర్రావు, మేలిపాక రాము, శ్రీను, గణేష్, నారాయణరావు, మట్టా అప్పారావు, గండెం చిన్న, గోపాలకృష్ణ, ఊటరాజు, గుమ్మాల గణేష్, ఇల్లాగంతుల పరదేశి, మైచర్ల అప్పలనాయుడు, ఊట చిరంజీవి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వైసీపీలో రావడం పై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీహెచ్‌కు ఎంఆర్ఐ స్కానర్ కేటాయించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేజీహెచ్‌లో ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రంతో పాటు తక్షణమే ఇతర మౌలిక సదుపాయాలు పెంచాలంటూ ప్రజారోగ్య వేదిక కోరింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినికి లేఖ కూడా రాసింది. పేదలకు సంజీవి నిలా ఉన్న కేజీహెచ్లో రోజు రోజుకై వైద్య సేవలు క్షీణిస్తున్నాయని. తమ దృష్టికి వచ్చిం దన్నారు. పెద్దాస్పత్రి లో ఎంఆర్ఐ స్కాన్ పనిచేయడం లేదని, అధికారులు కూడా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలే దని ఆ సంస్థ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా రోగుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. తక్షణమే ఆ యంత్రానికి మరమ్మతులు చే యించడం, లేదా కొత్తది కొనుగోలు చేయా లని కోరారు. కేజీహెచ్ రోగుల అవసరాలు, డిమాండ్ మేరకు మౌలిక సదుపాయాల్ని మెరుగు పర్చాలని విజ్ఞప్తి చేశారు. అందు కోసం అదనపు నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న పోస్టుల్ని కూడా వెంటనే భర్తీ చేయించాలని ప్రజారోగ్య వేదిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎంపీ రమణయ్య, కార్యదర్శి టి. కామేశ్వరరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీలో కొత్తగా మరో 13 (ఉప) జిల్లాలు

ప్రకారం ప్రస్తుత అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా, పార్వతీపురం, మన్యం, నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం, కడప, కోనసీమ, ఏలూరు, తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాల్లో కొత్తగా ఉప జిల్లాలు ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ తరపున ఈ నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీ చేసింది. అలాగే ఈ నోటిఫికేషన్ తక్షణం అమల్లోకి వస్తుందని కూడా ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా ఏర్పాటైన ఈ ఉప జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాల విభజన కూడా చేపడుతున్నారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయాల్ని విభజిస్తూ నోటిఫికేషన్ లో ప్రత్యేకంగా ప్రకటించారు. దీని ప్రకారం ప్రస్తుత రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్పులు జరగబోతున్నాయి.

కొత్తగా ఏర్పాటైన ఉప జిల్లాల్లో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం నోటిఫికేషన్ లో తెలిపింది. అలాగే కొత్తగా ఏర్పాటయ్యే సదరు రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కూడా ఇందులో వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ లో ప్రకటించిన గ్రామాలన్నీ ఇకపై కొత్త జిల్లాల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది. అలాగే గ్రామ సచివాలయాల పరిధుల్లోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులతో బిజెపి ఎంపీ జీవీఎల్ భేటీ

సోమశేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొండా.ఎల్లాజీ రావు ,గూటూరు .శంకర్రావు ,కిలాని ముసలయ్య ,ప్రకాష్ ,నాగేశ్వరరావు ,కట్టా పద్మ,అప్పలరాజు ,భువనేశ్వరి ,రమణ ,రోహిణి ,పావని ,జ్యోతి ,భారతి ,రంజిత్ ,ఏఎస్ఆర్ ,వెంకట్రావు ,గరికిన పైడ్రాజు ,పేర్ల సత్యారావు ,పేర్ల అప్పారావు, లయన్స్ క్లబ్ దాస్, తాతారావు ,ప్లీడర్ ఈశ్వరరావు ,వెంకట్రావు, సూరిబాబు, సత్తిబాబు, రాజశేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నృసింహ స్వామి అవతారంలో జగన్నాథుడు

ప్రాంతాలకు చెందిన భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి కనిపించారు. జగన్నాథ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. రాజ గోపాల రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకుడు జగన్నా దాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరుగుతున్నాయి.

## అమెరికా, భారత్ సంబంధాలు

"ఈ పర్యటనతో రెండు దేశాల సంబంధాలలో మార్పు వచ్చిందని స్పష్టమైంది. తక్కువ సమయంలోనే ఈ బంధం చాలా దృఢమైన బంధంగా మారింది" అన్నారు.

చైనాతో దిగజారుతున్న సంబంధాలను బ్యాలన్స్ చేసేందుకు అమెరికా భారత్‌ను మరింత దగ్గరకు తీసుకుంటోంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన పట్టును పటిష్టం చేసుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే ఇది.

ఇటీవలికాలం వరకు భారత్, అమెరికా మధ్య సంబంధాలు అంత గొప్పగా ఏమీ లేవు.

2005లో అణు ఒప్పందం ఒక మైలు రాయి కాగా, ఆ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు సవ్యంగా సాగలేదు. ఈ ఒప్పందం జరిగిన మూడు సంవత్సరాల తర్వాత అణు రియాక్టర్ల కొనుగోలును నిషేధిస్తూ భారత దేశం చట్టం చేసింది. 'ఫ్రెండ్స్ విత్ బెనిఫిట్స్: ది ఇండియా-యూఎస్ స్టోరీ' అనే కథనం రాసిన రచయిత్రి సీమా సిరోహీ రెండు దేశాల మధ్య సంబంధాలపై మాట్లాడారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికాల మధ్య సంబంధాలలో నిబద్ధత లోపించిందని సీమా సిరోహీ అన్నారు. అయితే మోదీ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు మెరుగయ్యాయి. అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా భారతదేశానికి సంబంధించిన వ్యవహారాలలో మెరుగైన మార్గాలను అనుసరించాలని తన అధికార యంత్రాంగానికి సూచించారు.

## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగించిందని, తద్వారా స్థిరత్వం ఏర్పడిందనీ సత్యవతి చెప్పారు. మంచి ఆలోచనలు, ఆకాంక్ష, సామర్థ్యం గల యువత ద్వారానే భారతదేశ పరివర్తనఅనేపెనుసవాలుసాధ్యమవుతుందన్నారు. భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవాలకు దారి తీయనున్న ఈ ప్రయాణంలో భాగస్వాముల్కైన రాబోయే తరాల భవిష్యత్తు ఏమిటనేది నిర్ణయిస్తుందని ఇందులో విద్యార్థులు, యువతకు అధిక బాధ్యత ఉంటుందన్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం తొలిసారిగా అనకాపల్లిలో యువశక్తి పెంపుదలలో భాగంగా యువ ఉత్సవ్-2023 పేరున 'అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం, బానిసత్వం%--%వలసవాద మనస్తత్వాలను తొలగించడం, వారసత్వం, ఐక్యత, సంఘీభావం, పౌరులలో కర్తవ్య భావం (పంచ-ప్రాణాలు)' ప్రధాన అంశాలుగా జిల్లా స్థాయిలో డిబేట్, యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రఫీ, సాంస్కృతిక, సంప్రదాయక వారసత్వ ప్రదర్శనల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవ వనరుల సద్వినియోగంకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె చెప్పారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి.మహేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఎన్‌వైకే రాష్ట్ర సలహా కమిటీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ, సెట్విస్ మేనేజర్ కె.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎన్‌వైకే ఏపీఎస్ అల్లం రామప్రసాద్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ ఐ.షరీఫ్, ఎన్.వై.కె.జాతీయ అవార్డు గ్రహీత ఆర్.లీలాప్రసాద్‌రెడ్డి, జిల్లా క్రీడాప్రాధికారిక సంస్థ అధికారి (డీఎస్‌డీవో) అనంత లక్ష్మి శ్రీ గౌరీ గ్రంథాలయ ఉపాధ్యక్షుడు కాండ్రేగుల జగ్గారావు, ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీతలు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), కాండ్రేగుల శంకరబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యువ ఉత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను ఎంపీ సత్యవతి సందర్శించారు.

## హర్యానా సీఎంకు స్వాత్మానందేంద్ర ఆహ్వానం

ప్రత్యేక కార్యదర్శి కే శివప్రసాద్, హర్యానా రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి టీవీఎస్ఎన్ ప్రసాద్ తదితరులు చండీగఢ్‌లో స్వాత్మానందేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు

# డాక్టర్లకు విధులపై శిక్షణ



**పార్వతీపురం:** వైద్యులు అంకితభావంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. జగన్నాథం తెలిపారు. శనివారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో కొత్తగా నియమితులైన వైద్యులకు వారి విధులపై అవగాహన కల్పిస్తూ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. జగన్నాథరావు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ మంది గిరిజనులు, పేదవారని రాజు ప్రభుత్వ వైద్య సేవలు మీదే ఆధారపడతారని కావున వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవలు అందించాలన్నారు .

అత్యవసర విధులు, క్షేత్ర పర్యటనలు , ఆశా, ఎ.ఎన్.ఎమ్. లతో కలిసి యాప్స్ పర్యవేక్షణ, మాతా శిశు సంరక్షణ, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మొదలగు వాటిపై పూర్తి అవగహన కల్పించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ సమన్వయంతో కలిసి పని చేయాలని అయన అన్నారు.

కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డా. డి. భాస్కరరావు, డా.ఎం. నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లా పస్ సేవలను వినియోగించు కోండి



ప్లా పస్ అనగా పెర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యూటీలిటీ సర్వీసెస్, ప్రజలు ప్రతి రోజు వినియోగించు కొనే సేవలైన రవాణా, పోస్టల్, టెలిగ్రాఫ్, ఎలక్ట్రిసిటీ మొదలైన ప్రజా వినియోగ సేవలకు సంబందించిన వివాదాల పరిస్కార వేదికయే శాశ్వత లోక్ అదాలత్ అని బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు ఈ రోజు న్యాయ సేవాసదన్, విజయనగరం లో జరిగిన న్యాయ సేవాసదన్ లొ జరిగిన న్యాయ అవగాహనా సదస్సులో జిల్లా లోని ప్రజా సేవలు చేసే జిల్లా అధికారులతో పాల్గొని ప్రశంగించారు.

ఈ ప్రజా సేవలలో ఏమైనా లోపమున్నచో ప్లాపస్ సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

ప్లాపస్ చైర్మన్ జి. దుర్గయ్య మాట్లాడుచు ప్రజా సేవలైన వైద్యం, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఇన్సూరెన్సు, ఆసుపత్రులు మొదలైన సేవలలో లోపమున్నచో ఒక కోటి రూపాయలవరకు నష్టపరిహారమును పొందగలిగిన కేసులను ఇచ్చట ఉచితంగా రుసుము లేకుండా ఫైల్ చేసుకొని పరిహారమును పొందవచ్చునని ఇది ప్రతి వివాదమును వేగవంతమైన విచారణను అందిస్తుందని మరియు ఇరు పార్టీలు న్యాయమూర్తితో మాట్లాడ వచ్చునని ఇది సాధారణ కోర్టులలో సాధ్యం కాదని పేర్కొనిరి గౌ శ్రీమతి కె. నాగమణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు మాట్లాడుచు ఫీజు లేకుండా కేసులు ఫైల్ చేసుకొనే సదుపాయం కేవలం లోక్ అదాలత్ మరియు శాశ్వత లోక్ అదాలత్ లలో మాత్రమే కలదని ఈ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని కోరిరి ఈ కార్యక్రమం నకు జిల్లా అధికారులు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# చురుగ్గా మొదలైన జగనన్న సురక్ష సర్వే



**విజయనగరం:** ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలో చేపట్టిన ఇంటింట సర్వే చురుగ్గా ప్రారంభమయ్యింది. నిర్దేశించిన 16 మండలాల్లోని 18 సచివాలయాల పరిధిలో తొలి రోజు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పర్యటన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వారి చెప్పిన అంశాలను నమోదు చేసుకున్నారు. కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులకు సంబంధించిన అంశాలపై వివరాలు సేకరించారు. తొలి రోజు 16 మండలాల పరిధిలో 11 రకాల సేవలకు సంబంధించి 64 టోకెన్లు నమోదు అయినట్లు డి.ఎల్.డి.ఓ. నిర్మలా దేవి తెలిపారు. ఆయా గ్రామాల్లో జరగబోయే జగనన్న సురక్ష కార్యక్రమం తాలుకా షెడ్యూల్ గురించి వివరించారు.

ఆయా మండలాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష సర్వేలో స్థానిక ఎంపీడీవోలు, తహశీల్దార్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు భాగస్వామ్యమయ్యారు.

# పనితీరు బాగుంటేనే టికెట్ :

## ఎమ్మెల్యేలకు సీఎం వార్నింగ్



వచ్చే 9 నెలలు అత్యంత కీలకంకానున్నాయని చెప్పారు. ప్రజలకు చేరువుగా ఉండడానికి గడగడపకు బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల మీ గ్రాఫ్ పెరగుతుంది. ఇంతకుముందున్నా.. బ్రహ్మాండమైన మెజార్టీలు తిరిగి మనకే రావాలన్నారు సీఎం జగన్. అందుకే గడపగడపకూ కార్యక్రమాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. వర్క్‌షాపులో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు. ఇది అందరికీ చాలా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. దీని ద్వారా పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తామని, గ్రాఫ్ బాగోలేకపోతే అలాంటి వారిని కొనసాగించడం కుదరదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. అలాంటి వారిని కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టం వాటిల్లితుందని సీఎం జగన్ చెప్పారు. గడపగడపకూ కార్యక్రమం వల్ల గ్రాఫ్ పెరుగుతుందన్నారు. అలా జరగకపోతే.. మార్చక తప్పని పరిస్థితి వస్తుందని చెప్పారు. సర్వేలో ఆయా ఎమ్మెల్యేల గ్రాఫ్ అనుకూలంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు.

# వర్సిటీ మైదానంలో మెక్కలు నాటిన అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం ఉదయం వర్సిటీ అధికారులు మెక్కలు నాటారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఏయూ మైదానం చుట్టూ మెక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రెండు సంవత్సరాల కంటే అధిక వయసు కలగిన మెక్కలను ప్రత్యేకంగా తీసుకువచ్చి మైదానం చుట్టూ నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య టి.శోభశ్రీ, డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ ప్రకాష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. రావి, వేప, నేరేడు, తెల్లమద్ది,మహాగని, తురాయి, బాదం,గానుగ, బిల్వ వంటి మెక్కలను మైదానం చుట్టూ నాటారు.

పంచాంగం

ఆదివారం 25-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : శు. సప్తమి రా. 08.05
నక్షత్రం : పుబ్బ ఉ. 07.20
వర్జ్యం : ప. 03.10 ల 04.54

# ఎంపీ నిధులతో బోరుబావి ఏర్పాటు



పెదబయలు మండల కేంద్రం గల సంతసడ్డు లలో ఎంపీ నిధులతో బోర్ బావి ఏర్పాటు చేస్తున్న సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పాంగి సింహాచలం. మండలంలో మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేడి మాధవి పార్లమెంట్ నిధులతో ఐదు బోర్ బావులు శాంక్షన్ కాగా వాటిలో ఒకటి పెదబయలు వారపు సంత షెడ్డులో ఓ బోర్ బావి నిర్మించి వారపు సంతకు వచ్చే వినియోగదారులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్, కొరియోగ్రాఫర్ జయంత్ లను కలవనున్న జేపీ నడ్డా



బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం తెలంగాణలో పర్యటిం చనున్నారు. రేపు మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో ఆయన శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. కాసేపు ఆయన నోవాటెల్ హోటల్ లో ఉంటారు. ఈ సమయంలో ఆయన ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆనంద్ శంకర్ జయంత్ లతో సమావేశం కానున్నారు.

ఆ తర్వాత సాయంత్రం 4.15 గంటలకు హెలికాప్టర్ ద్వారా నాగర్ కర్నూల్ సభకు వెళతారు. 5 గంటల నుంచి 6 గంటల వరకు సభలో పాల్గొంటారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు ఎయిర్ పోర్ట్ నుంచి తిరువనంతపురంకు బయల్దేరతారు.

# హాయ్ ఏపీ.. బైబై బీపీ: రోజా



'హాయ్ ఏపీ.. బైబై వైసీపీ' అనేది మన నినాదమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. దీనికి మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు. 'హాయ్ ఏపీ.. బైబై బీపీ (బాబు, పవన్)' అనే నినాదాన్ని ప్రజలు అందుకుంటారని అన్నారు. పవన్ కల్యాణ్ పార్టీకి జిల్లాల అధ్యక్షులు లేరని, 175 స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు లేరని చెప్పారు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ ను రాష్ట్రం నుంచి తరిమేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.

పవన్ ఒక రోజు సీఎం అవుతానని అంటారని, మరొకరోజు ఎమ్మెల్యే అవుతానని చెపుతారని రోజా ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేస్తారో అనే క్లారిటీ పవన్ కు ఉండాలని అన్నారు. వైసీపీ నేతలను కొడతా అని చెప్పడానికే పార్టీ పెట్టారా? అని ప్రశ్నించారు. అన్నీ చేస్తున్న జగన్ ను కాదని పవన్ కు ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. స్లొగన్ దగ్గర నుంచి మేనిఫెస్టో వరకు అన్నింటినీ చంద్రబాబు కాపీ కొడుతున్నారని... బుర్ర పెట్టి కొత్తగా ఆలోచించే శక్తి కూడా వీరికి లేదని రోజా అన్నారు. చంద్రబాబు, పవన్ కలిసి వచ్చినా, విడివిడిగా వచ్చినా తమకు భయం లేదని చెప్పారు.

## అన్న ప్రసాదానికి విరాళం ఇచ్చిన లక్ష్మీ రామారావు దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం HB కాలనీ కృష్ణ కాలేజ్ రోడ్ విశాఖపట్నం కు చెందిన మద్దిల రామారావు శ్రీమతి లక్ష్మి దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదం నకు రూబీ 1,01116/- నగదు రూపంలో పి ఆర్ ఓ ఆఫీస్ వద్ద ఉన్న డొనేషన్ కౌంటర్లో పి ఆర్ ఓ నాయుడు గుమస్తా రాము చేతుల మీదుగా అందించారు వీరికి దేవస్థానం వారు స్వామివారి దర్శనం యంత్రము వేద పండితుల వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి శాలువాతో సత్కరించి ఆలయ పర్యవేక్షణ పి సునీల్ కుమార్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

విశాఖ సమాచారమ్

ఆదివారం 25-06-2023

# దుష్కర్మఫలితం

మనం జన్మజన్మలుగా సంపాదించుకున్న పుణ్య ఫలాలన్నీ - ఎలా తుడుచుపెట్టుకు పోతాయో ఒకసారి పరిశీలిద్దాంఞా!

ఈరోజు చాలామందిమి, పూజలు చేసాము, వ్రతాలు నోచాము, దానాలు చేసాము, ధర్మాలు ఆచరించాము, అని విర్ర వీగుతుంటాము, కానీ అవి ఎంతవరకు మనలను - భగ్వద్ సన్నిధికి చేర్చుతాయని ఆలోచించము కదూ. అలాంటి ఒక సంఘటన మహాభారతం లో చోటు చేసుకుంది. అదేమిటో ఒకసారి పరిశీలిద్దామా?

కురుక్షేత్ర యుద్ధం ముగిసింది. కృష్ణుడు పాండవులను తీసుకుని హస్తినాపురానికి వస్తాడు. తన వందమంది పుత్రులను పోగొట్టుకున్న ధృతరాష్ట్రుడు శోకంలో మునిగిపోయి ఉంటాడు.

కృష్ణుడి రాకను గమనించిన ధృతరాష్ట్రుడు ఎదురువెళ్లి బోరున విల పిస్తాడు. చిన్న పిల్లాడిలా ఏడుస్తున్న అతన్ని కృష్ణుడు ఓదార్చేందుకు ప్రయత్నిస్తాడు.

ధృతరాష్ట్రుడి దు:ఖం కోపంగా మారి కృష్ణుడిని నిలదీస్తాడు.

"అన్నీ తెలిసి కూడా, మొదటి నుంచీ జరిగేదంతా చూస్తూ కూడా సాక్షాత్తూ భగవంతుడవైన నువ్వు ఎందుకు మిన్నకుండి పోయావు? ఇంత ఘోరాన్ని ఎందుకు ఆపలేదు? కావాలని ఇదంతా ఎందుకు జరగనిచ్చావు? ఈరోజు తనకు వందమంది పుత్రులను పోగొట్టుకునే స్థితిని ఎందుకు కలగజేశావు?" అని నిలదీస్తాడు.

అందుకు అన్నీ తెలిసిన కృష్ణుడు ఇలా సమాధాన మిస్తాడు

"ఓ రాజా! ఇదంతా నేను చేసిందీ కాదు, నేను జరగనిచ్చిందీ కాదు, ఇది ఇలా జరగడానికి, నీకు పుత్ర శోకం కలగడానికీ అన్నిటికీ కారణం నువ్వూ, నీ కర్మ. యాభై జన్మల క్రితం నువ్వొక కిరాతుడివి (వేటగాడు)

ఒకరోజు వేటకు వెళ్లి రోజంతా వేటాడినా నీకు యేమీ దొరకని సందర్భంలో, ఒక అశోకవృక్షం మీద రెండు గువ్వల జంట వాటి గూటిలో గుడ్లతో నివసిస్తున్నాయి, వాటిని నీవు చంపబోగా ఆ రెండు పక్షులూ నీ బాణాన్ని తప్పించుకుని బతుకగా, అప్పటికే సహనం నశించిన వాడివై కోపంతో ఆ గూటిలో ఉన్న వంద గుడ్లను ఆ రెండు పక్షులు చూస్తుండగా విచ్ఛిన్నం చేశావు.

తమ కంటి ముందే తమ నూరుగురు పిల్లలు విచ్ఛిన్నం అవుతున్నా కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండి పోయాయి. ఆ పక్షుల గర్భశోకం దుష్కర్మగా నిన్ను వదలక వెంటాడి ఈ జన్మలో నిన్ను ఆ పాపం నుంచి విముక్తుడిని చేసి కర్మబంధం నుంచి విడిపించింది."

"నువ్వు ఎన్ని జన్మలెత్తినా ఎక్కడ ఉన్నా, ఎవరు నిన్ను ఉపేక్షించినా, ఎవరు నిన్ను శిక్షించలేకపోయినా, నీ కర్మ నిన్ను తప్పకుండా వెంటాడుతుంది. వదలక వెంటాడి ఆ కర్మఫలాన్ని అనుభవింప జేస్తుంది, కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు!" అని అంటాడు.

ధృతరాష్ట్రుడు సమాధానపడ్డట్టు అనిపించినా మళ్లీ కృష్ణుడిని తిరిగి ప్రశ్నిస్తాడు...

"కర్మ అంత వదలని మొండిదే అయితే యాభై జన్మలు ఎందుకు వేచి ఉన్నట్టు? ముందే ఎందుకు శిక్షించలేదు.?" అని ప్రశ్నిస్తాడు.

అందుకు కృష్ణుడు చిరునవ్వు నవ్వి .. "ఓ రాజా! వందమంది పుత్రులను ఒకే జన్మలో పొందాలంటే ఎంతో పుణ్యం చేసుకోవాలి....ఎన్నో సత్కర్మలు ఆచరించాలి, ఈ యాభై జన్మలు నువ్వు ఈ వందమంది పుత్రులను పొందడానికి కావాల్సిన పుణ్యాన్ని సంపాదించు కున్నావు, వందలాది మంది పుత్రులను పొందేంత పుణ్యం నీకు లభించాకే నీ కర్మ తన పనిచేయడం మొదలుపెట్టింది!" అని సెలవిస్తాడు.

అది విన్న ధృతరాష్ట్రుడు ఒక్కసారిగా కుప్పకూలి పోతాడు.

మనం జన్మ జన్మలుగా సంపాదించుకున్న పుణ్య ఫలాలన్నీ ఏ జన్మలో ఎలా తుడిచిపెట్టుకు పోతాయో ఎవరికీ తెలియదు, అందు కోసం చేసుకున్న పుణ్యాన్ని చూసి మురిసి పోవడం వద్దు, అహంకార మమ కారాలకు దూరంగా ఉండి, 'అంతా భగవదేచ్ఛ' అని ఆయనకే అర్పితం చేయడం నేర్చుకోవాలి. అప్పుడే ఈ మానవ జీవితంలో సుఖశాంతులు మిగులుతాయి.

భూమి మీదపడి నప్పటినుండి భూమిలో కలిసేంత వరకు అనుక్షణం జాగ్రత్తలో ఉండాలి. ఏ ఆధ్యాత్మిక కథ విన్నా గజేంద్ర మోక్షము కాని, ఏ కథైనా మనకర్మ ఫలమే. నవ్వులో గానీ, మాటలాడుటలో గానీ, అతి జాగ్రత్తవహించాలి. గతాన్ని ఏమీ చేయలేకపోయినా ఇప్పటినుండి జాగ్రత్తగా వ్యవహరించాలి!"

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం.డిఆర్ఎం/ పనులు/బిజెడ్ఎ/17/2023/ తేది. 23.06.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం. 01 టెండరు నెం.: ఈ-జోన్-ఎస్1-ఎస్ఎల్ఆర్-2023 పని పేరు : ఎడిఇఎన్/ఎస్ఎల్ఆర్ పరిధిలో శ్రీ వెంకటేశ్వరపాలెం (కలిపి) నుండి గూడూరు (కలిపి) మరియు కెఎపిటి (కలిపి) నుండి ఓబివిపి (ప్రత్యేకంగా) సెక్షన్ యందు మరమ్మత్తులు మరియు నిర్వహణ పనుల కొరకు 01.07.2023 నుండి 30.06.2024 కాలపరిమితికి కాంట్రాక్టు. టెండరు విలువ (రూ.) 91,47,743/- ధరావత్తు (రూ.) 1,83,000/- పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది : 11.07.2023

వ.నెం. 02 టెండరు నెం.: ఈ-జోన్-ఎస్1-ఓజిఎల్-2023 పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు : ఎడిఇఎన్/ఓజిఎల్ పరిధిలో కావలి (కలిపి) నుండి చినగంజాం (కలిపి) వరకు 01.07.2023 నుండి 30.06.2024 నడుమ కాలపరిమితికి మరమ్మత్తులు మరియు నిర్వహణ పనులు. టెండరు విలువ (రూ.) 64,48,463/- ధరావత్తు (రూ.) 1,29,000/- పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది : 11.07.2023

వ.నెం. 03 టెండరు నెం.: ఈ-35-ఈస్ట్-బిజెడ్ఎ-2023 పని పేరు : రాయనపాడు : వీల్ షాప్ యొక్క బే-1 & బే-2 పొడిగింపు. టెండరు విలువ (రూ.) 87,33,018/- ధరావత్తు (రూ.) 1,74,700/- పూర్తి చేయు కాలం: 14 (పద్నాలుగు) నెలలు మూసివేయు తేది : 07.07.2023

వ.నెం. 04 టెండరు నెం.: ఈ-జోన్-నార్త్-బిజెడ్ఎ-23-24 పని పేరు : వార్షిక జోనల్ కాంట్రాక్టు: దక్షిణ మధ్య రైల్వే యొక్క రాయనపాడు వద్ద గల వేగన్ వర్క్‌షాప్ మరియు స్క్రాప్ డిపో యందు 01.07.2023 నుండి 30.06.2024 మధ్య కాలమునకు అన్ని షాపులు, సర్వీసు భవనములు, రోడ్లు, వాటరింగ్ ఎరేంజ్‌మెంట్లు నిర్వహించుటకు వార్షిక సెక్షన్ కాంట్రాక్టు. టెండరు విలువ (రూ.) 1,00,00,000/- ధరావత్తు (రూ.) 2,00,000/- పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు మూసివేయు తేది : 10.07.2023

ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్/ పనులు/విజయవాడ

A0961

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

# జగనన్న సురక్ష'ను విజయవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, కమిషనర్, డైరక్టర్, మున్సిపల్ అడ్మినస్ట్రేషన్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ లతో కలిసి జగనన్న సురక్ష పథకం అమలుపై జిల్లా అధికారులతో మరియు క్షేత్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం చాలా ముఖ్యమని, అధికారులందరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చే ప్రతి అర్జీని పెండింగ్ లేకుండా జగనన్న సురక్ష ద్వారా పరిష్కారం చూపాలని అన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరించాలన్నారు. మండల స్పెషలాఫీసర్లు రేపటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జూన్ 1 నుంచి క్యాంపులు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్పెసల్ ఆఫీసర్లు ఎమ్మెల్యేలతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు.

జులై ఒకటి నుంచి జరుగు క్యాంపింగ్ సమయంలో క్యాంప్ జరుగు చోట ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి నెలాఖరు వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో నిర్వహించబడుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న 656 సచివాలయాలలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలో ఐదు సచివాలయాలను ఒక క్లస్టర్ గా క్యాంపు నిర్వహిస్తారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి సచివాలయంలోనూ క్యాంపు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. పట్టణ పరిధిలో 607 సచివాలయాలకు గాను 189 క్యాంపులు నిర్వహణకు ప్రణాళిక చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో 70 టీములు గ్రామీణ ప్రాంతంలో 8 టీములు పనిచేస్తాయని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను ప్రత్యేక అధికారికి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇంకనూ ఎవరైనా అర్హత ఉండి లబ్ధి పొందనట్లైతే ముందుగా ఈ వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చు వాలంటీర్లు, సెక్రటేరియట్ సిబ్బందికి తమ అర్హతలు అందించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. క్యాంపు నిర్వహణ రోజులలో వృద్ధులకు వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీవో భాస్కర్ రెడ్డి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా ఇంఛార్జి పూర్ణిమా దేవి, జోనల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, క్షేత్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు , జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను చిన్నచూపు చూస్తున్నారు

### సీపీఎం నాయకులు గంగారం

గంగవరం పోర్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు విషయంలో చిన్న చూపు చూస్తున్నారు అని గంగారాం మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గంగారాం మాట్లాడుతూ గంగవరం పోర్ట్ రావడం వల్ల మా బతుకులు బాగుపడతాయని సముద్రాన్ని దారాదత్తం చేసిన మత్స్యకారు లను ఉద్యోగాలు ఇచ్చి తక్కువ వేతంతో పని చేసుకోవడం శ్రమ దోపిడీ జరుగుతుందని గంగారాం మండిపడ్డారు. పక్కనే ఉన్న పోర్ట్ లో 30 నుంచి 35 వేలు రూపాయలు ఇస్తూ ఉంటే ఇక్కడ పనిచేసే కార్మికులకు 14000 రూపాయలు ఇవ్వడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరే జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలు అనారోగ్య కారణాలతో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఆర్థిక సాయం అందజేశారు. హెచ్.సీ 897 జి.దేముడు గొలుగొండ పోలీస్ స్టేషన్ పని చేస్తూ ఆనందపురం వద్ద రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు అతని భార్య దేవి, అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెచ్.సీ 645 జి.అప్పన్న స్పెషల్ బ్రాంచ్, అతని భార్య ధనలక్ష్మి, దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పి.సి 1425 కె.అప్పారావు కుమార్తె మోక్షిత లకు లంసం గ్రాంట్, ఫ్లాగ్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి .75,000 రూపాయల చొప్పున నగదు చెక్కులను జిల్లా ఎస్పీ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మురళి కృష్ణ పోలీసు శాఖ లో పని చేస్తూ విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, పోలీస్ శాఖ తరఫున వారి కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, డి.పి.ఓ ఏ.ఓ బి.శారద, ఆఫీస్ సూపరింటెండెంట్ బి.నిర్మల పాల్గొన్నారు.

# నృసింహా స్వామి వారికి భక్తుల తాకిడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి వారు నృసింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నృసింహస్వామి అవతారం శనివారం కావడంతో భక్తులతో వేలాదిగా తరలి వచ్చారు శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం తరపున శ్రీ నృసింహస్వామి అవతారంలో ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శనివారం ఉదయం నుండి శ్రీ స్వామివారికి విశేష అర్చనలు, సహస్రనామార్చనలు ప్రత్యేక పూజలు జరిగాయి.

శనివారం నగరంలో శ్రీ జగన్నాథ స్వామి వారి ఉత్సవాలలో భాగంగా నృసింహావతారం పురస్కరించుకొని నేడు సింహాచలం దేవస్థానం తరుపున ఆలయ స్థానాచార్యులు టి. రాజు గోపాల్ ప్రధానాచార్యులు రమణమూర్తి ఆలయ సహాయ కార్య కార్యనిర్వహణాధికారి భ్రమరాంభ, నరసింహారాజు పర్యవేక్షకులు పాలూరి నర్సింగరావు సునీల్ కుమార్ నాదస్వర వేదమంత్రాలతో నృసింహస్వామి అవతారం గల జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవాదాయ శాఖ ఉప కమీషనర్ ఎస్. సుజాత, సహాయ కమీషనర్ మరియు ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరీష, ఈ ఓ టి. రాజగోపాల్ రెడ్డి, అర్చకులు పద్మనాభా చార్యులు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# కౌలు రైతులకూ పంట రుణాలు - వ్యవసాయ సలహా మండలి నిర్ణయం



**విజయనగరం:** ఈ ఖరీఫ్ సీజనులో అర్హత కలిగిన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులను జారీ చేసి, వారికి కూడా విరివిగా పంట రుణాలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి నిర్ణయించింది. ఛైర్మన్ గేదెల వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. వ్యవసాయంతోపాటు, ఉద్యానశాఖ, పశు సంవర్థకశాఖ, బిందు తుంపర్ల సేద్యం, మత్స్యశాఖలకు చెందిన వివిధ అంశాలపై చర్చించారు. ఖరీఫ్‌కు అన్నివిధాలా సన్నద్ధం కావాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ పరిస్థితిని జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు వివరించారు. గత సమావేశంలో చర్చించిన విషయాలు, అమలు పర్చిన అంశాలను ఆయన వివరించారు. ఖరీఫ్‌కు అవసరమైన 42,308 క్వింటాళ్ల వరి విత్తనాలను, సుమారు 24వేల మెట్రిక్ టన్నుల ఎరువులను సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 28 లోగా ఇకెవైసి పూర్తిచేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లాలో అర్హత ఉన్న కౌలు రైతులందరికీ రుణాలు ఇప్పించేందుకు వీలుగా, వారికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని కోరారు. సమయం ఎక్కువగా లేనందున ఇప్పటినుంచే కార్డుల జారీ ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. ఖరీఫ్‌లో విత్తనాలకు రైతులు ఇబ్బంది పడకుండా, ముందే అవసరమైన స్టాకు తెప్పించి, ఆర్‌బికెల్లో సిద్దంగా ఉంచాలని అన్నారు. రైతులు ప్రయివేటు వర్తకులను ఆశ్రయించే అవసరం లేకుండా, ప్రతీ విత్తనంకూడా ఆర్‌బికెల ద్వారానే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. ఈ క్రాప్ నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. విత్తనాలు, ఎరువుల సరఫరాను పర్యవేక్షించేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో ఖరీఫ్‌కు అవసరమైన అన్ని రకాల చర్యలనూ చేపట్టినట్టు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పశువులు అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోందని, లక్షణాలను గుర్తించి, వాటి నివారణకు తగిన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సభ్యులు వీధికుక్కల వల్ల ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావించగా, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివిధ ప్రమాదాల కారణంగా వలలు నష్టపోయిన మత్స్యకారులకు, సబ్సిడీపై వాటిని అందించాలని మత్స్యశాఖకు ఆదేశించారు.

వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, రైతుల పలు సమస్యలను ప్రస్తావించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంపద రకం వరి విత్తనాలకు మంచి గిరాకీ ఉందని, వీటిని ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో, రైతులు ప్రయివేటు వర్తకుల దగ్గర కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. వీధికుక్కల బారినపడి తరచూ పశువులు, జీవాలు మృత్యువాత పడుతున్నాయని, రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వలలు, ఇళ్లు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.

బొబ్బిలి శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న వైఎస్ఆర్ పశు నష్టపరిహారం గురించి ప్రశ్నించారు. బిందు సేద్యం యూనిట్లు త్వరగా గ్రౌండింగ్ జరిగేలా చూడాలని కోరారు. 2022 డిసెంబరు వరకు పెండింగ్‌లో ఉన్న పశు నష్టపరిహారం ఇటీవలే మంజూరయ్యిందని, ఈ నెలాఖరుకు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని పశు సంవర్థకశాఖ జెడి తెలిపారు. వైఎస్ఆర్ పశుబీమా పథకం గురించి ఆయన వివరించారు.

ఈ సమావేశలో రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినవెంకట రామినాయుడు, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, పశు సంవర్థకశాఖ జెడి డాక్టర్ విశ్వేశ్వర్రావు, ఎపిఎంఐపి పిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, మత్స్యశాఖ డిడి నిర్మలాకుమారి, ఇతర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు జగన్నాథం, కృష్ణమ్మ, మధుసూధనరావు, వాసుదేవరావు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ టెక్నో స్కూల్లో తనిఖీలు నిర్వహించిన విద్యాశాఖ అధికారులు



**భీమవరం :** భీమవరం ఆదర్శనగర్ లోని నారాయణ టెక్నో స్కూల్లో శనివారం డివైఈఓ శ్రీరామ్ శనివారం తనిఖీలు నిర్వహించారు. స్కూల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామన్నారు. స్కూల్లో ఉన్న పుస్తకాలను చూసి అధికారులు నివ్వెరపోయారు. పాఠశాల సిబ్బందిపై డివైఈవో శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేసి బుక్స్ విక్రయిస్తున్న రూమ్ సీజ్ చేసి తాళం చేశారు.

# ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుందని మీకు తెలుసా!



ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్క రూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం వల్ల కావచ్చు. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడి Telogen Effluvium అనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టు కోవడం వల్ల జుట్టు మరింత దెబ్బ తింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగు పరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి.

కొబ్బరి నూనె: కొబ్బరి నూనెలో కొవ్వు, ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ, తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగిం చవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలిక పాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు.

కలబంద: కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్‌ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి.

ఉల్లిపాయ రసం: ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను తరగండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. ఏ విషయంలోనైనా ఒత్తిడికి గురి కాకుండా, నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అనేది అందరికీ ముఖ్యమైన విషయం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సమతుల్య ఆహారం చాలా అవసరం, కాబట్టి మీ ఆహారంలో తగినంత ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉండేలా చూసుకోండి.

# కాళ్ళ మధ్య దద్దుర్లు ఇబ్బంది పెడుతున్నాయా?



తొడల లోపలి దురద, రాషెస్ ఇబ్బంది పెడుతున్నాయా? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! కొందరికి ఎప్పుడూ తొడల మీద కాళ్ల మధ్య దద్దుర్లు రావడం మనకి తెలిసే ఉండవచ్చు. మీకు దగ్గరగా ఉన్న వ్యక్తులు కూడా ఈ ప్రభావాన్ని కలిగి ఉంటారు. వేసవిలో అధిక వేడి కారణంగా చెమట పట్టడం వల్ల తొడ ప్రాంతంలో ఈ రకమైన దురద వస్తుంది. ఈ దురద కాళ్ల మధ్య ఉండడం వల్ల అంత తేలికగా తగ్గదు. మనం ఆఫీసులో లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నప్పుడు, ఈ ప్రాంతంలో దురద ఒక రకమైన అసౌకర్యాన్ని కలిగిస్తుంది. తొడల దురదను వదిలించు కోవడానికి జామకాయ సహాయ పడుతుంది. కొబ్బరి నూనెను జామకాయ తొక్కతో కలిపి దురద ఉన్న ప్రదేశంలో రాయండి. మరో రెండు రోజుల్లో దురద మాయమవుతుంది. ఆవాల నూనె, నీరు మరియు నిమ్మ నిమ్మరసం, ఈ మూడిటిని కలిపి గ్రైండ్ చేసి ఆ పేస్టును దురద ఉన్న ప్రదేశంలో రాస్తే దురద వెంటనే మాయమవుతుంది. కొత్తిమీర ఆకులు 20 గ్రాముల ఆకుకూరల ఆకులను 100 గ్రాముల నీటిలో ఉడకబెట్టండి. తొడ దురదగా ఉన్నప్పుడు ఈ నీటితో ఆ ప్రాంతాన్ని కడగాలి. ఆకుకూరల ఆకులను చూర్ణం చేసి దురద ఉన్న చోట రాసుకుంటే మూలాల్లోని దురద నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. నిమ్మ మరియు అరటిపండు శరీరానికి చాలా మేలు చేసే ఆహారం. వివిధ వ్యాధులకు కూడా ఇది అద్భుతమైన ఔషధం. దురద ఉన్న ప్రదేశంలో నిమ్మరసం మరియు అరటిపండు మిశ్రమాన్ని అప్లై చేయడం వల్ల దురద త్వరగా నయమవుతుంది. కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి దురద ఉన్న చోట అప్లై చేసి చేతులతో మృదువుగా మసాజ్ చేయాలి. ఇది దురదను వేగంగా నయం చేస్తుంది. చర్మ వ్యాధులకు సింపుల్ రెమెడీస్ దురద, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులు ఎవరికైనా రావచ్చు. వీటన్నింటికీ సహజ సిద్ధమైన నివారణలు మంచి ఫలితాలను ఇస్తాయి. దీనికి ఆవు నెయ్యి చక్కటి పరిష్కారం. క్యాన్సర్-పోరాట గుణాలను కలిగి ఉన్న ఆవు నెయ్యి ఈ పరిస్థితికి సరైన ఔషధం. నెయ్యి ఎంత పాతదైతే అంత పుల్లగా ఉంటుంది. మరియు చాలా విలువైనది. పాత నెయ్యి చాలా పుల్లగా ఉంటుంది మరియు వివిధ చర్మ వ్యాధులకు పరిష్కారాన్ని ఇస్తుంది. నెయ్యి ఎలా ఉపయోగించాలి? తామర వంటి పరిస్థితులకు నెయ్యి ఒక వరం. ఆవు నెయ్యి ఎంత సేవించినా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు, దానికి బదులు రకరకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఒత్తిడి వంటి రుగ్మతలకు, 10 గ్రాముల ఎండుమిర్చి, పసుపు సీసం, గాల్వనైజ్ సాల్మన్ మరియు నెయ్యిలో కలపండి.ఈ మిశ్రమాన్ని తామర ప్రభావిత ప్రాంతంలో రోజుకు 3-4 సార్లు రాయండి. రాబోయే కొద్ది రోజుల్లో తామర పూర్తిగా మాయమవుతుంది. ఈ రకమైన స్కిన్ ఇన్ఫెక్షన్ సకాలంలో చికిత్స చేయకపోతే వివిధ తీవ్రమైన పరిణామాలకు కారణమవుతుంది. ఈ రకమైన ఇన్ఫెక్షన్ ముఖ్యంగా జననేంద్రియాలు లేదా చంకలు వంటి దాచిన ప్రదేశాలలో సంభవించినప్పుడు మరింత తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. తడి బట్టలు, గట్టి బట్టలు, చెమట, సబ్బు మొదలైన వాటి వల్ల ఈ వ్యాధులు వస్తాయి. ఈ ఇన్ఫెక్షన్ వల్ల చర్మం ఎర్రగా, దద్దుర్లు, దీర్ఘకాలం దురదగా మారుతుంది. ఒకసారి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే, అది నయం కావడానికి చాలా సమయం పడుతుంది.

# పిగ్మెంటేషన్ నుండి దూరంగా ఉండండిలా!




వేసవి కాలంలో మీ నుదిటిపై హైపర్పిగ్మెంటేషన్ సమస్య తరచుగా పెరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఈ సీజన్‌లో ప్రకాశవంతమైన సూర్య కాంతి తాకడం లేదా పదేపదే చెమట తుడుచుకోవడం. మధుమేహం సమస్య ఉన్నవారిలో నుదురు రంగు కూడా నల్లగా ఉండే అవకాశం ఉంటుంది. నుదిటి యొక్క ముదురు రంగును తేలికగా చేయడానికి, మీరు అనేక సహజ నివారణలు చేయవచ్చు. ఇవి నుదురు నలుపును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ నివారణలు వెంటనే వాటి ప్రభావాన్ని చూపించవని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం, కానీ క్రమంగా చూడవచ్చు. కాబట్టి నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించడానికి కొన్ని సహజసిద్ధమైన ప్రయత్నాలను ఇక్కడ మీకు చెప్పబోతున్నాం, ఆ తర్వాత మీరు నుదుటిపై ఉన్న నలుపును తొలగిం చుకునే ప్రయత్నం చేయవచ్చు. క్రింది చిట్కాలలో అందరికీ అన్నీ నప్పకపోవచ్చు. దయచేసి మీ చర్మ తత్వాన్ని బట్టి ఇవి మీకు సరిపడతాయో లేదో తెలుసుకుని వాడగలరు.

నుదురు నలుపును పోగొట్టే రెమెడీస్

1. నిమ్మరసం: నిమ్మరసం సహజ బ్లీచింగ్ ఏజెంట్ యొక్క లక్షణాలను కలిగి ఉంది, ఇది మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో సహాయ పడుతుంది. దీన్ని ఉపయోగించడానికి, మీరు చేయా ల్సిందల్లా తాజా నిమ్మకాయను పిండి, దాని రసాన్ని తీయండి. దాన్ని తర్వాత మీ నుదిటిపై అప్లై చేసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

2. కలబంద కలబందలో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, దీని కారణంగా నుదిటిపై నల్ల మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా తాజా కలబంద జెల్‌ను మీ నుదిటిపై అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడగాలి.

3. టమోటా రసం: టొమాటో జ్యూస్‌లో ఉండే సహజసిద్ధమైన యాసిడ్స్ చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. మీ నుదిటిపై టొమాటో రసాన్ని అప్లై చేసి 1 నిముషం అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి.

4. పసుపు: పసుపును సహజ చర్మ కాంతివంతంగా పిలుస్తారు. దీన్ని ఉపయోగించడం వల్ల మీ నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక చెంచా పాలలో చిటికెడు పసుపు పొడిని కలిపి నుదుటిపై రాయండి. దీని తర్వాత, కాసేపు ఇలా ఆరనిచ్చి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడగాలి.

5. బంగాళాదుంప రసం: బంగాళా దుంపలలో సహజమైన బ్లీచ్ ఏజెంట్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. ఒక పచ్చి బంగాళా దుంపను తురుమి, దాని రసాన్ని తీయండి. తర్వాత ఈ రసాన్ని మీ నుదుటిపై సర్క్యులర్ మోషన్‌లో అప్లై చేసి 2 నిమిషాల పాటు మసాజ్ చేసి 1 నిమిషం తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

6. పెరుగు: పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది, ఇది టానింగ్‌ను తొలగించడంలో మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఇది చర్మానికి మెరుపును కూడా తెస్తుంది. పెరుగును నుదుటిపై రాసి తేలికపాటి చేతితో మసాజ్ చేసి అరగంట పాటు ఉంచిన తర్వాత కడిగేయాలి.

7. నూనె: టానింగ్‌ను తొలగించడంలో నూనెలు కూడా ప్రభావవంతంగా ఉంటాయి. నూనెలు చర్మాన్ని శుభ్రపరిచే అనేక రకాల కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి. హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడానికి నూనెలను కూడా పూయవచ్చు. కొబ్బరినూనె, ఆలివ్ నూనె కలిపి నుదుటిపై రాసుకుని మర్దన చేసి కడిగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది వారానికి 3 నుండి 4 సార్లు వర్తించవచ్చు. వీటిని వాడాకా ముఖాన్ని సబ్బుతో మాత్రం కడకండి. బియ్యంపిండిని వాడండి.

# ఆరోగ్యం గురించి నిజాలని నమ్మేవన్నీ అపోహాలే, నిజాలేంటో తెలుసా?



ఆరోగ్యం విషయం వచ్చే సరికి చాలా మంది చాలా రకాల సలహాలు ఇస్తుంటారు. కడుపు మంటగా ఉందని, ఉబ్బరంగా ఉందని, జలుబు చేసిందని చెబితే చాలు రకరకాల చిట్కాలను టకటకా చెప్పేస్తుంటారు. అందులో చాలా వరకు మంచి ఫలితాలను ఇస్తాయి కూడా. అలాగే ఆరోగ్యం విషయంలో చాలా మంది అవగాహన ఉన్నప్పటికీ కొన్ని అపోహలను కూడా నిజమని నమ్మేస్తుంటారు. దెబ్బలు తగిలితే అవి తినొద్దు ఇవి తినొద్దు, ఆ ఫుడ్స్ తింటే ఈ రోగం వస్తుంది అంటూ చాలానే చెబుతుంటారు. అయితే చాలా మంది నిజమని నమ్మే కొన్ని అపోహలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు

1.వెజిటేరియన్స్‌కు తగినంత ప్రోటీన్ అందదు: ఇందులో ఎంతమాత్రం నిజం లేదు. శాకాహారులు కూరగాయలు, ఎండు బఠానీలు, బీన్స్, చిక్‌పీస్, కిడ్నీ బీన్స్, తృణధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా ఉత్పత్తులు సహా అనేక రకాల ఆహారాలు తినడం ద్వారా తగినంత ప్రోటీన్ తీసుకుంటారు. మాంసంలో మాత్రమే ప్రోటీన్ ఉంటుంది, కూరగాయల్లో, తృణధాన్యాల్లో ఉండదు అనుకోవడం తప్పు. అలాగే శాకాహారులు కాల్షియం, ఐరన్, విటమిన్ బి12, డి వంటి ఇతర పోషకాల కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.

2. చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయి: చర్మం కింద ఉండే ఆయిల్ గ్రంథులు సెబమ్ అనే పదార్థాన్ని ఎక్కువగా ఉత్పత్తి చేసినప్పుడు మొటిమలు ఏర్పడతాయి. ఇది సాధారణంగా చర్మాన్ని లూబ్రికేట్ గా ఉంచడానికి సహాయపడుతుంది. అయితే అధికంగా ఉత్పత్తయ్యే సెబమ్, మృత చర్మ కణాలు చర్మ రంధ్రాలను మూసివేసినప్పుడు, ఆ ప్రాంతంలో చికాకు, వాపు, ఎర్రగా మారుతుంది. సెబాకెస్ గ్రంథులు హార్మోన్ల కారణంగా అధిక సెబమ్ ను ఉత్పత్తి చేస్తాయి. ఇతరుల కంటే టీనేజర్లలో మొటిమలు ఎక్కువగా కనిపించడానికి అదే కారణం. అలాగే కొన్ని సందర్భాల్లో ఒత్తిడి, జెనెటిక్స్ కూడా కారణం కావొచ్చు. అంతే కానీ చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయన్నది అపోహ మాత్రమే.

3. చేతి వేళ్లు విరవడం వల్ల ఆర్థరైటిస్ వస్తుంది: చేతి వేళ్లు విరవడం అదే మెటికలు వేయడం వల్ల ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పులు ) వస్తాయని కొందరు నమ్ముతుంటారు. చేతి వేలి జాయింట్లలో సైనోవియన్ అనే ద్రవం ఉంటుంది. దీంట్లో ఒకరకమైన గ్యాస్ ఎప్పటికప్పుడు నిండిపోతుంది. దీంతో చేతి వేళ్లను విరిచినప్పుడు గ్యాస్ ఒక్కసారిగా తొలగిపోవడం వల్ల టిక్ అనే శబ్దం వస్తుంది. తరచూ ఇలా చేతి వేళ్లను విరవడం వల్ల మృదులాస్థి దెబ్బతింటుందని వైద్యులు చెబుతున్నారు. అయితే దీని వల్ల కీళ్లనొప్పులు (ఆర్థరైటిస్) వస్తుందన్న ఆధారాలేవీ లేవు.

4. ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయవద్దు: ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదని చాలా మంది అంటారు. అయితే ఏరోబిక్ లాంటి వ్యాయామాలు చేయడం వల్ల శ్వాస రేటు పెరుగుతుంది. క్రమంగా ఈ స్థాయిని పెంచుతూ పోతే ఊపిరితిత్తుల శక్తిని మెరుగు పరుస్తుంది. రన్నింగ్ లాంటి వాటికి దూరంగా ఉండటం మంచిదే కానీ పూర్తిగా వ్యాయామం చేయకపోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నడక, సైక్లింగ్, స్విమ్మింగ్, బేస్ బాల్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ వంటి (ఎక్సర్‌సైజ్ ఇండ్యూస్డ్ ఆస్తమా)ని ప్రేరేపించే అవకాశం తక్కువగా ఉన్న అనేక క్రీడలు ఉన్నాయి.

5. స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది: స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది అనడం కొంత వరకు తప్పే. పెప్టిక్ అల్సర్ కేసుల్లో దాదాపు మూడింట రెండు వంతులు హెలికోబాక్టర్ పైలోరీ వల్ల వస్తాయి. యాస్పిరిన్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ తీసుకోవడం, లేదా పొగాకు తాగడం, ఆల్కహాల్ సేవించడం వంటివి అల్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. అయితే మసాలా అహారాలు, స్పైసీ ఫుడ్స్ తినడం వల్ల అప్పటికే ఉన్న అల్సర్ ఎక్కువ అవుతుంది తప్ప కొత్తగా అల్సర్ రాదు.

# నెల్లూరు చేపల పులుసు - ఆంధ్రా స్టైల్ ఫిష్ కర్రీ



ఆంధ్రా రుచులంటే అందరికీ చాలా ఇష్టం. ముఖ్యంగా నాన్ వెజ్ వంటలు. ముఖంగా కొంచెం కారంగా తినాలనుకునే వారికి నెల్లూరు వంటకాలు స్పెషల్‌గా ట్రీట్ చేస్తాయి. ఇక ప్రాంతాల వారీగా తీసుకుంటే ఒక్కొక్కో జిల్లాకు ఒక్కో ప్రత్యేకమైన వంట ప్రసిద్ధి చెంది ఉంటుంది. ఉదాహరణకు గుంటూరు చికెన్, కాకినాడ కాజా, రాయలసీమ నాటుకోడి పులుసు, నెల్లూరు చేపల పులుసు ఆహా ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అందుకే చాలా మందికి ప్రాంతీయ వంటకాలంటే చాలా ఇష్టం. ఈ రోజు మనం నెల్లూరు చేపల పులుసు గురించి తెలుసుకుందాం ఈ నెల్లూరు చేపల పులుసు వంటకాన్ని మనం ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు . దీన్ని ఇంట్లో అందరూ ఇష్టపడతారు. నెల్లూరు చేపల పులుసు పచ్చిగా, కారంగా, నోరూరిస్తూ, రుచిగా బాగుంటుంది. అసలు నెల్లూరు చేపల పులుసు వంటకంలో మిరియాలు మరియు కొత్తిమీర ఉండవు, కానీ చాలా వంట పుస్తకాలలో దాని గురించి ప్రస్తావించబడింది. మాంసాహార వంటలు నెల్లూరు చేపల పులుసు - ఆంధ్రా స్టైల్ ఫిష్ కర్రీ

తయారు చేయుటకు పట్టే సమయం: 10 నిమిషాలు, వంటకు పట్టే సమయం: ఒక గంట, మొత్తం సమయం 1:10ని॥లు. ఐదుగురికి సరిపడా వంట.

కావలసినవి: 4 టేబుల్ స్పూన్లు అల్లం, (ఇండియన్ నువ్వులు) నూనె, 1/4 టీస్పూన్ ఆవాలు, 1/4 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1/4 టీస్పూన్ మెంతి గింజలు, 3 ఎండు ఎర్ర మిరపకాయలు, 3 రెమ్మలు కరివేపాకు, 8 లవంగాలు, తరిగిన వెల్లుల్లి, 4 పచ్చిమిర్చి, 15-20 చిన్న ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు), 1 నిమ్మ సైజు చింతపండు, 6 చాలా పండిన టమోటాలు, 1 టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్లు ఎర్ర మిరప పొడి, 3 టీస్పూన్లు ధనియాల పొడి (ధనియా), 1.5 టీస్పూన్ ఉప్పు, ఎముకలతో 500 గ్రాముల మంచినీటి చేప, 4 కప్పుల నీరు, స్పైస్ పౌడర్ కోసం: 1/8 టీస్పూన్ మెంతి గింజలు 1/4 టీస్పూన్ ఆవాలు, 1 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1 టీస్పూన్ కొత్తిమీర గింజలు, 1 టీస్పూన్ నల్ల మిరియాలు తయారీ విధానం: 1. పాన్‌లో 6-8 టేబుల్ స్పూన్ల అల్లం (నువ్వులు) నూనె వేసి వేడి చేయండి. నూనెతో వేడి అయ్యాక అందులో ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఎండు మిరపకాయలు మరియు కరివేపాకు జోడించండి. కరివేపాకు కరకరలాడే వరకు వేయించాలి. 2. సన్నగా తరిగిన వెల్లుల్లి, తరిగిన పచ్చిమిర్చి మరియు సన్నగా తరిగిన ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు) జోడించండి. మీ అభిరుచికి అనుగుణంగా పచ్చిమిర్చి జోడించండి. అవి లేత గోధుమరంగు వచ్చేవరకు వేయించాలి. మీరు జింజిలీ ఆయిల్ ఉపయోగిస్తుంటే నూనె బుడగలా వస్తుంది. పర్లేదు. 3. పెద్ద నిమ్మకాయ సైజు చింతపండును 2 కప్పుల వేడి నీటిలో నానబెట్టండి. ఇది 20 నిమిషాలు నాననివ్వండి. చింతపండును బాగా పిండుకుని గుజ్జులా చేసుకోవాలి. విత్తనాలను వదిలించుకోవడానికి గుజ్జును వడకట్టండి. పక్కన పెట్టండి. 4. బ్లెండర్లో 6 టమోటాలు పేస్ట్ చేస పక్కన పెట్టండి. 5. టొమాటో ప్యూరీ మరియు చింతపండు గుజ్జు జోడించండి. ఒక టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్ల ఎర్ర కారం పొడి మరియు 3 టీస్పూన్ల ధనియాల పొడి (ధనియా) జోడించండి. నిష్పత్తి 1:2:3. ఉప్పులో కలపండి. మరో 2 కప్పుల నీరు కలపండి. 6. గ్రేవీని ప్రతి 5 నిమిషాలకు ఒకసారి కదిలిస్తూ తక్కువ మంట మీద 30 నిమిషాలు ఆవేశమును అణిచిపెట్టుకోండి. 30 నిమిషాల తర్వాత నూనె పైకి తేలడం ప్రారంభమవుతుంది. గ్రేవీ ఉడికిందనడానికి ఇది ఖచ్చితంగా సంకేతం. 7. అందులో చేప ముక్కలను వేసి తక్కువ మంట మీద 7-8 నిమిషాలు ఉడికించాలి. ఈ రెసిపీకి మంచినీటి చేప బాగా ఉడికి మంచి వాసన వస్తుంది. 8. చేపలు ఉడుకుతున్నప్పుడు, కూర కోసం మసాలా పొడిని తయారు చేద్దాం. ఒక భారీ పాన్ వేడి చేసి, మెంతులు, జీలకర్ర, కొత్తిమీర, ఆవాలు మరియు ఎండుమిర్చి వేసి 5 నిమిషాలు చిన్న మంటపై పొడిగా వేయించండి. 9. తక్కువ మంట కీలకం. తొందర పడవద్దు. అంతా పాప్ అవ్వడం మరియు బ్రౌన్ రంగులోకి వచ్చే వరకు డ్రై రోస్ట్ చేయండి. వేడి నుండి తీసివేసి ఒక ప్లేట్ మీద చల్లబరచండి. మిశ్రమం చల్లారిన తర్వాత చాలా మెత్తగా మెత్తగా రుబ్బుకోవాలి. 10. పాన్ కు పొడిని జోడించండి. ఒక నిమిషం మంట తగ్గించి పెట్టుకోండి. వేడిని తీసివేసి, అన్నంతో వేడిగా సర్వ్ చేయండి.

# విద్యార్థులకు విజ్ఞానం

1. సుల్వా సూత్రం ఏ అంశానికి సంబంధించినది? - జ్యామితి.
2. అసతో మా సద్గమయ ఎక్కడ నుండి తీసుకోబడింది? - ఋగ్వేదం నుండి.
3. ఆర్యులు బయటి నుండి వచ్చి ఎక్కడ స్థిరపడ్డారు? - పంజాబ్‌లో.
4. ఋగ్వేదంలోని ఏ మండలం పూర్తిగా సోముడికి అంకితం చేయబడింది? -తొమ్మిదవ మండలం
5. ప్రసిద్ధ గాయత్రీ మంత్రం ఏ పుస్తకంలో ఉంది? - ఋగ్వేదంలో.
6. ప్రాచీన భారతదేశంలో నింక్ అని దేనిని పిలుస్తారు? - బంగారు ఆభరణాలు.
7. యోగా తత్వాన్ని ఎవరు ప్రతిపాదించారు?- పతంజలి
8. ఉపనిషత్తులు దేనిపై ఆధారపడి ఉన్నాయి? - తత్వశాస్త్రంపై.
9. మహాభారతం యొక్క రెండవ పేరు ఏమిటి? - జైసంహిత.
10. ప్రపంచంలో అతిపెద్ద ఇతిహాసం ఏది? - మహాభారతం.
11. ఏ పుస్తకాన్ని బౌద్ధుల రామాయణం అని పిలుస్తారు? - బుద్ధచరిత.
12. బుద్ధచరితాన్ని ఎవరు రచించారు? - అశ్వఘోష్.
13. మహావిభాషా శాస్త్ర రచయిత ఎవరు? -వసుమిత్ర.
14. ఏ బౌద్ధ కూర్పు గీత వలె పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది?- అభిధమ్మ పిటకా.
15. యోగాచారా లేదా విజ్ఞానవాదం యొక్క ఘాతకుడు ఎవరు? - మైత్రేయనాథ.
16. కృష్ణుడిని హెరాకిల్స్ అని ఎవరు పిలిచారు? - మెగస్తనీస్.
17. ఇస్లాం మత స్థాపకుడు ఎవరు? - హజ్రత్ ముహమ్మద్ సాహిబ్.
18. ముహమ్మద్ సాహబ్ ఎప్పుడు మరియు ఎక్కడ జన్మించాడు?- 570AD, మక్కా.
19- మహమ్మద్ సాహెబ్ పుట్టినరోజున ఏ పండుగ జరుపుకుంటారు? - ఈద్ - ఇ - మిలాద్ - ఉల్ - నబీ.
20- జొరాస్ట్రియనిజం యొక్క ప్రధాన గ్రంథం ఏది? - జెండ్ అవెస్టా.

## పేద కుటుంబానికి వనిత వాకర్స్ క్లబ్ చేయూత



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఓ నిరుపేద మహిళ కుటుంబానికి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న వనిత వాకర్స్ క్లబ్, త్రీ స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మీకు అండగా మేమున్నామంటూ , ఆదుకోవడానికి ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే 57వ వార్డు సుభాష్ నగర్ చాకలి వీధిలో ఇటీవల గుదే సరోజిని అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు పిల్లలు, భర్త ఉన్నారు. వీరంతా పేదవాళ్లు కావడంతో శనివారం సరోజిని దశదిన కర్మ కావడంతో వనిత వాకర్స్ క్లబ్ గవర్నర్ కె. జ్యోతి, అధ్యక్షురాలు, బి రమణి, కార్యదర్శి, బి నాగమణి, కోశాధికారి బి. జయ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి నెలకు సరిపడా రేషన్, ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించి, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు మైనావతి, అరుణ, రాధ, అమల తదితరులు పాల్గొన్నారు.

## 32వ జాతీయస్థాయి వుషూ పోటీలకు జిల్లా క్రీడాకారులు



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): జాతీయ స్థాయి వుషూ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి ప్రతిష్టలను పెంచాలని శ్రీకాకుళం జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు కల్లేపల్లి శ్రీధర్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక కోడి రామ్మూర్తి క్రీడ ప్రాంగణంలో పయనమైన క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ జిల్లా వుషూ క్రీడాకారులు ఇటీవల కాలంలో జిల్లాస్థాయి నుండి జాతీయస్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ముందంజలో ఉన్నారని కొనియాడారు. గత 13 సంవత్సరాలుగా వుషూ క్రీడాలో శిక్షణ ఇస్తున్న కోచ్‌ల ప్రతిఫలమేనని అన్నారు. జిల్లా వుషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్ మాట్లాడుతూ ఇటీవల గుంటూరు లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీనియర్ విభాగంలో ముద్దాడ శిరీష, బైరి ధనుంజయ్ రావు బంగారు పతకాలు సాధించడం వలన, ఈనెల 26 నుండి జూలై 1వ తారీఖు వరకు పూణేలో జరిగిన 32వ సీనియర్ వుషూ జాతి స్థాయి పోటీల్లో ముద్దాడ శిరీష అండర్ -65 విభాగంలో, బి ధనుంజయ రావు అండర్ -56 విభాగంలో పాల్గొంటున్నారని అన్నారు. క్రీడా కారుల ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మాన కృష్ణ దాసు, ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పి సుందరరావు మాస్టర్, టైక్వాండో అసోసి యేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురిటి తారకరామా, రెడ్డి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి పై దాడి చేసిన చిరుత చిక్కింది!



తిరుమల అలిపిరి మార్గంలో మూడేళ్ల బాలుడు కౌశిక్ పై చిరుత దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి లో బాలుడు తీవ్రంగా గాయపడగా హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందున్న కౌశిక్ ను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పరామర్శించారు. అయితే అలా దాడి చేసిన చిరుత తాజాగా బోనులో చిక్కింది.

మొన్న రాత్రి తిరుమల మెట్ల మార్గంలో బాలుడి పై దాడి చేసిన చిరుత బోనుకు చిక్కింది. బాలుడి పై చిరుత దాడి చేసిందన్న విషయం తెలియగానే దాన్ని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు రంగం లోకి దిగారు. దాడి అనంతరం అలిపిరి మార్గంలో 150 ప్రాంతాల్లో అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఇందులో భాగంగా చిరుత సంచారాన్ని గమనించిన అటవీ శాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం రెండు వేర్వేరు ప్రాంతాల్లో రెండు బోన్లను ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి 10:45 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కినట్లు అధికారులు తెలిపారు. ఒక్క రోజు వ్యవధిలోనే చిరుతను బంధించడం పై భక్తులు టీటీడీ అధికారులను అభినందిస్తున్నారు.

ఈ సందర్భంగా స్పందించిన ఈవో ధర్మారెడ్డి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. రాత్రి 7 గంటల తరువాత అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం నుంచి 200 మంది చొప్పున భక్తులను బృందాలుగా పంపే ఏర్పాటు చేశారు. వీరితోపాటు సెక్యూరిటీ గార్డ్ ఉంటారు. ఇదే సమయంలో సాయంత్రం 6 గంటల తరువాత ఘాట్ రోడ్డులో వెళ్లే ద్విచక్ర వాహనదారుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధికారులు యోచిస్తున్నారని అన్నారు.

కాగా గురువారం 7వ మైలు దగ్గర మూడు సంవత్సరాల బాలుడు కౌశిక్ పై చిరుత దాడిచేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అందరి అరుపులకు భయపడిన చిరుత బాలుడిని 150 మీటర్ల దూరంలో వదిలేసి వెళ్లింది. ప్రస్తుతం ఐసీయూ లో చికిత్స పొందుతున్న కౌశిక్ పరిస్థితి నిలకడగా ఉందని తెలిసింది.

# పెంచిన విద్యుత్ చార్జీలు మేం తగ్గిస్తాం - టిడిపి



గాజువాక, (విశాఖ సమాచారమ్): తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని జగన్మోహన్ రెడ్డి ఈ 4 సంవత్సరాలలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై 56 వేల కోట్ల రూపాయలు భారం వేసారని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ఈరోజు గాజువాక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య ప్రతినిధులు సమావేశమై విద్యుత్ కోతలపైన. చార్జీలు మూతలపైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలను తప్పు పట్టారు. తన అనంగ సోదరుడైనటు వంటి అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయిబాబా విద్యుత్ కంపెనీకి ఈ నాలుగేళ్లలో 93 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దారాదత్తం చేశారని విమర్శించారు ప్రయోజనం. వివిధ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులను దోపిడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆందోళన అతి త్వరలోనే చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. గాజువాక నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్. 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నమ్మి అప్పారావు గాజువాక నియోజవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట్రావు. 65 వార్డు ప్రధాన కార్యదర్శ కర్రీకృష్ణ.జిల్లా బీసీ సెల్ నాయకులు బొంగు రాజు. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ నాయకులు సోమనాయుడు, ముద్దాన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా పనుల కారణంగా పలు రైళ్ళు రద్దు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):

రైళ్ల రద్దు

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా ఈ క్రింది రైళ్ల రద్దు చేయబడ్డాయి

1. రైలు నం. 17239 గుంటూరు-విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు గుంటూరు నుండి బయలుదేరుతుంది.

2. రైలు నం. 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 27.06.2023 నుండి 03.07.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.

3. రైలు నం. 22701 విశాఖపట్నం-విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.

4. రైలు నం. 22702 విజయవాడ - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు విజయవాడ నుండి బయలుదేరుతుంది.

5. రైలు నం. 17267 కాకినాడ - విశాఖపట్నం ప్యాసింజర్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు కాకినాడలో



బయల్దేరుతుంది.

6. రైలు నం. 17268 విశాఖపట్నం-కాకినాడ ప్యాసింజర్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే ప్రత్యేక రైలు రద్దు చేయబడుతుంది.

7. రైలు నం. 07466 రాజమండ్రి-విశాఖపట్నం ప్యాసింజర్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు రాజమండ్రి నుండి బయలుదేరే ప్రత్యేక రైలు రద్దు చేయబడుతుంది.

8. రైలు నం. 07467 విశాఖపట్నం-రాజమండ్రి ప్యాసింజర్ 26.06.2023 నుండి 02.07.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే ప్రత్యేక రైలు రద్దు చేయబడుతుంది.

రైళ్ల మళ్లింపు

కింది రైళ్లు సాధారణ మార్గంలో నిడదవోలు-భీమవరం టౌన్- గుడివాడ-విజయవాడ మీదుగా మళ్లించిన మార్గంలో కాకుండా నిడదవోలు-ఏలూరు-విజయవాడ మీదుగా నడుస్తాయి.

1. రైలు నం. 13351 ధన్‌బాద్ - అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్ 27, 30 జూన్-2023, 1 జూలై-2023లో ధన్‌బాద్‌లో బయలుదేరుతుంది. స్టాపేజ్ తాడేపల్లి గూడెం, ఏలూరును తొలగించింది.


2. రైలు నం. 12889 టాటా నగర్-SMV బెంగళూరు ఎక్స్‌ప్రెస్ టాటా నగర్ నుండి జూన్ 30-2023న బయలు దేరుతుంది.

3. రైలు నం. 18637 హటియా-SMV బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హటియా నుండి జూలై 01-2023న బయలుదేరుతుంది.

4. రైలు నం. 12835 హటియా-SMV బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హటియా నుండి జూన్ 27-2023న మళ్లించిన మార్గంలో నడుస్తుంది

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు రైల్వే అధికారులు.

# కుమారుడికి ఉరి వేసిన తల్లి



ఫిల్మ్‌నగర్: హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత, తన కుమారుడితో సహా ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

ఫిల్మ్ నగర్‌లో నివాసం ఉంటోన్న విశ్వనాథ్, శిరీష (22) దంపతులకు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు మూడేళ్ల బాలుడు మనీష్ ఉన్నాడు. ఏం జరిగిందో తెలియదు శనివారం రాత్రి శిరీష, తన కొడుకు మనీష్ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కి ఉరి వేసుకుని విగతజీవులుగా కనిపించారు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

**అసలేం జరిగింది:**

పెళ్లైన నాటి నుంచి శిరీషను అత్తింటి వారు నానాకష్టాలు పెట్టేవారు. బాలుడు మనీష్ పుట్టాక వేధింపులు ఇంకా ఎక్కువయ్యాయి. ఇప్పుడు శిరీష మళ్లీ మూడు నెలల గర్భిణి అని తెలిసి అత్తింటి వేధింపులు జాస్తి అయ్యాయి. అటు పుట్టింటికి చెప్పుకోలేక ఇటు అత్తింటి వేధింపులు భరించలేక చివరకు ఆత్మహత్యే శరణ్యమని భావించింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గదిలో ఆత్మహత్యకు పాల్పడింది. శిరీష గదిలో నుంచి ఎంతకు బయటకు రాకపోవడంతో భర్త విశ్వనాథ్ గదిలోకి వెళ్లి చూడగా కుమారుడు మనీష్‌తో పాటు భార్య శిరీష ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. పరుగున వెళ్లి తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పాడు విశ్వనాథ్. అనంతరం శిరీష కుటుంబానికి సమాచారం అందించారు. శిరీష మృతదేహాన్ని చూసి ఆమె తల్లిదండ్రులు విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. తమ కూతురు, మనవడు మృతికి ఆమె అత్తింటి వారే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిరీషది నిజంగా ఆత్మహత్యా? లేదా భర్త, అత్తమామలు చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ




శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): కరూర్ వైశ్య బ్యాంక్ 107వ వార్షికోత్సవ పురస్కరించుకొని శ్రీకాకుళం పట్టణం కృష్ణా పార్కు సమీపంలో ఉన్న బ్యాంకు నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ పి. జగన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ 107 సంవత్సరాలుగా ప్రజలకు చేరువై ఆర్థిక పరిపుష్టికి దోహదపడటం సంతోష అని ఈ సందర్భంగా రక్తదానం చేయడం కూడా ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. బ్యాంక్ మేనేజర్ రత్న రాజేష్ చుండూరు మాట్లాడుతూ ఖాతాదారుల సహకారంతో మెరుగైన సేవలు అందించమని, ఇంకా సేవలు మెరుగుపరుచుకోవటానికి కృషి చేస్తూ ఉంటామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా తను స్వయంగా రక్తదానం చేయడం జరిగినది.

మాగంటి మురళీమోహన్ జన్మదినం పురస్కరించుకుని జైబేరి గ్రూప్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడినది బలగ సమీపంలో ఉన్న షోరూంలో 35 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా షోరూం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శాంతారావు గారు మాట్లాడుతూ స్వచ్ఛంద రక్త దానం చేసి మరికొందరికి ప్రాణం నిలపాలని ఆలోచనతో ఈ సేవా కార్యక్రమాలు చేపట్టాలని భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ పి జగన్ మోహన్ రావు గారు రక్తదాతలు అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పి.చైతన్యకుమార్, కె.సత్యనారాయణ, ప్రకాష్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం



పరవాడ, (విశాఖ సమాచారమ్): ప్రజారోగ్యానికి సేంద్రియ పద్ధతిలో చేసే వ్యవసాయం చాలా అవసరమని రీసస్టైనబులిటీ లిమిటెడ్ హెడ్ కె. రవికుమార్ అన్నారు. శనివారం రీసస్టైనబులిటీ సహకారంతో పరవాడ మండలం స్వయభువరం గ్రామంలో రాంకీ ఫౌండేషన్ అమలు చేస్తున్న సేంద్రియ వరి సాగు ప్రాజెక్టులో భాగంగా రైతులకు వరి విత్తనాలు, సేంద్రియ ఎరువులు, పురుగుల మందుల పంపిణీ కార్యక్రమంలో రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా ఆహార పంటలు కూడా కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. దీనిపై చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో రామ్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రీసస్టైనబులిటీ లిమిటెడ్ అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టులో పాల్గొన్న రైతులందరూ అభినందనీయులని ప్రశంసించారు. గత మూడు సంవత్సరాలుగా స్వయభువరం గ్రామంలో ఇ ప్రాజెక్టు అమలు చేస్తూ మంచి ఫలితాలు సాధించామని రామ్కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ ఆనంద వ్యక్తం చేశారు. రామ్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిసస్టైనబులిటీ లిమిటెడ్ సహకారంతో అమలు చేస్తున్న ఇ ప్రాజెక్టులో వెల్లడించే సాంకేతిక సలహాలను, సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి చంద్రావతి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎల్ హెచ్ఆర్ మేనేజర్ శివారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది అనిత, రామ్కీ ఫౌండేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసరెడ్డి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ పార్క్‌లో కనీస సౌకర్యాల కోసం 15 లక్షల మంజూరు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం అనకాపల్లి, విజయనగరం జిల్లా వైఎస్ఆర్‌సీపీ జోనల్ ఇన్‌చార్జి, 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి, వాకర్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సాయంత్రం విశాఖ సెంట్రల్ పార్క్‌లో తాగునీటి, రెయిన్ షెల్టర్ వంటి సౌకర్యాలు కల్పించాలని వీఎంఆర్‌డీఏ కార్యదర్శి రంగయ్య ను కోరారు. వెంటనే వీఎంఆర్డీఏ కార్యదర్శి 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. వాకర్ క్లబ్ అధ్యక్షుడు రాజపత్పతరుడు, మాజీ డిప్యూటీ మేయర్ టి సత్యనారాయణ, వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సముద్రంలో మునిగిన బోటు, 37 మంది వలసదారులు గల్లంతు

వలసదారులతో వెళ్తోన్న ఓ పడవ మధ్యధరా సముద్రంలో బోల్తాపడింది. ట్యూనీషియా - ఇటలీ మధ్య సముద్రంలో మునిగిపోవడంతో దాదాపు 37 మంది గల్లంతయ్యారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ట్యూనీషియా పోర్ట్ ఆఫ్ స్ఫాక్స్ నుండి 46 మంది వలసదారులతో ఓ పడవ ఇటలీకి బయలుదేరింది. మధ్యలో బలమైన గాలుల కారణంగా వీరు ప్రయాణిస్తున్న బోటు ఇటాలియన్ ద్వీపం లాంపెడుసా వద్ద సముద్రంలో బోల్తాపడింది. ఈ పడవలో ఏడుగురు మహిళలు, ఓ చిన్నారి సహా మొత్తం 37 మంది గల్లంతు కాగా, ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదానికి గురైన సమయంలో మరో నౌక రావడంతో వీరు ప్రాణాలతో బయటపడినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ తెలిపింది.

ఉపసహారా ప్రాంతం నుండి వచ్చి ట్యూనీషియాలో అక్రమంగా నివసిస్తున్న వారిపై స్థానిక ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఆఫ్రికాలో నెలకొన్న అస్థిర పరిస్థితులు, ఆర్థికమాంద్యం కారణంగా అక్కడ జాత్యహంకార దాడులు పెరిగాయి. దీంతో ప్రజలు యూరప్ దేశాలకు వలస వెళు తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ట్యూనీషియా నుంచి మధ్యధరా సముద్రం అంతటా వలసలు పెరిగిపోయాయి.

## చావో రేవో అంటున్న కార్మికులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దశాబ్దకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మిక 'సమస్యలు పరిష్కరం కోరుతూ ఆందోళన దిగిన కార్మికులను పోలీసులు నిలువరించడంతో గంగవరం పోర్ట్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గంగవరం పోర్ట్ కార్మిక, ఉద్యోగ సంఘాల అధ్వర్యంలో శనివారం బెర్త్ -1 వద్ద కార్మికులు -ఆందోళన చేపట్టారు. ధర్నా నిర్వహిస్తుండగా యాజమాన్యం ఒత్తిడితో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ సందర్భంలో ఒక కార్మికునిపై పోలీసులు చేయి. చేసుకోవడంతో తీవ్ర ఘర్షణ ఏర్పడి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిర్వాసిత కార్మికులు చావో రేవో అంటూ జెట్టీల వైపు పరుగులు తీశారు... సముద్రాన్ని వేదికగా చేసుకొని అందోళన చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వాసిత కార్మికుల కుటుంబికులను సయితం గంగవరం పోర్ట్ ప్రధాన ద్వారం వద్దకు రావాలంటూ పిలుపు నిచ్చారు. దీంతో గంగవరం పోర్ట్ ప్రధాన ద్వారం, బెర్గ్- 1వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా గంగవరం ఫోర్ట్ కార్మికులు వేతనాలు పెంపుకోసం వివిధ పద్ధతుల్లో ఆందోళన చేపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు అధ్వర్యంలో - చర్చలు నిర్వహించారు. అయితే గంగవరం పోర్ట్ యాజమాన్య ప్రతినిధులు మొండిగా వ్యవహరించడంతో జిల్లా కలెక్టర్ సయితం చేతులెత్తేసారు. దీంతో కార్మికులు శనివారం బెర్త్ -1వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినదిస్తూ ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు యాజమాన్యం ఒత్తిడి మేరకు కాస్త కరుకుగా ప్రవర్తించడంతో ఆందోళన ఉద్రితమైంది. వేలాదిమంది కార్మికులు హోరున వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా సముద్రాన్ని వేదికగా చేసుకొని ఆందోళన ఉదృతం చేసేందుకు సిద్ధమవుతూ సాగరం వైపు వడివడిగా అడుగులు వేస్తూ పయనం సాగించారు. వీరిని నిలువరించేందుకు స్టీలు ప్లాంట్, గాజువాక, న్యూపోర్ట్ పోలీసులు స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ సహాయంతో రేస్పార్టీగా ఏర్పడి ఆందోళనకారులను అడ్డుకునేందుకు యత్నించారు. అయితే నిర్వాసిత కార్మికుల్లో అధికులు మత్సకారులు కావడంతో పరుగులు పెట్టారు. సముద్రంలో లోడింగ్ అన్లోడింగ్, బెర్తుల్లో కార్యకలా పాలను అడ్డుకొనేందుకు వీరు వెళ్తున్నారని భావించిన పోలీసులు వెనుకనే పరుగులు తీశారు. పదిమంది కార్మికులను అదులోకి తీసుకొని పోలీసు స్టేషన్కు తరలించారు. ఇదే సందర్భంగా ఆందోళనకు దిగిన కార్మికుల్లో ఇద్దరిని విధుల్లోంచి తొలగించినట్లు యాజమాన్యం చెప్పడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. ఒకప్పటి గంగవరం పోర్ట్ లిమిటెడ్ ఇప్పటి అధానీ పోర్టో వేతనాల కోసం కార్మికులు గడిచిన 15 ఏళ్లగా డిమాండ్ చేస్తున్నారు. అయినా వేతనాలు దక్కక పోవడం, కలెక్టర్ సయితం చేతులెత్తేయ్యడంతో చావో.. రేవో.. అంటే కార్మికులు ఆందోళన బాటపట్టారు.

## విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లపై సమీక్ష సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్ కల్పనపై శనివారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అధ్యక్షత న జరిగిన ఈ సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏయూ పరంగా ఇంటర్న్‌షిప్ కల్పనకు జరుగుతున్న కృషిని వివరించారు. వర్సిటీ పరంగా పూర్తిస్థాయిలో ఇంటర్న్‌సిప్స్ కల్పిస్తామని రిజిస్ట్రార్ వివరించారు.

## నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన భద్రతా దళాలు



పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించిన నలుగురు ఉగ్రవాదులను నేడు భద్రతా దళాలు మట్టుబెట్టాయి..

కుప్వార వద్ద జరిగిన ఈ ఆపరేషన్‌ను భారత సైన్యంలోని చినార్ కోర్ దళాలు, జమ్ముకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించాయి. దాదాపు వారం వ్యవధిలో ఇదే ప్రాంతంలో జరిగిన రెండో ఆపరేషన్ ఇది. ఈ ఎన్‌కౌంటర్ సరిహద్దుకు అత్యంత సమీపంలో మచిల్ సెక్టార్ వద్ద చోటు చేసుకొంది.

సరిహద్దుకు అవతల ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ముష్కరులు భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించే క్రమంలో కాలా జంగిల్ వద్ద ఎన్‌కౌంటర్ మొదలైంది. ఈ ఘటనలో నలుగురు ఉగ్రవాదులు మరణించారు. జూన్ 16వ తేదీన ఇదే జిల్లాలోని జుమగుండ వద్ద జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను సైన్యం మట్టుపెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఇక్కడ రోజుల వ్యవధిలోనే తొమ్మిది మంది ఉగ్రవాదులను సైన్యం హతమార్చినట్లైంది.

## నెల్లూరు వైకాపాలో వర్గపోరు..



**నెల్లూరు:** నెల్లూరు నగరంలో వైకాపా నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన ఓ సభలో నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...ఇటీవల డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ చేసిన బహిరంగ విమర్శలపై తీవ్రంగా స్పందించారు.

నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌ను ఉద్దేశించి విమర్శించారు. పార్టీ మారుతున్నాననే ప్రచారం మానుకోవాలన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలను బలోపేతం చేసి, మళ్లీ ఫైర్ బ్రాండ్‌లా మారి ఢీ కొంటానన్నారు.

''రాత్రిపూట పార్టీలో తాగి అనిల్‌ను ఓడిస్తామంటున్నారు. పగలు జై జగన్ అంటున్నారు. నాకు సినిమా చూపిస్తానని ఒకరు బహిరంగంగా అంటున్నారు. నేను తయారు చేసిన బొమ్మ అనిల్ అని చెబుతున్నారు. దమ్ముంటే సినిమా చూపించాలి. లే అవుట్ల వద్ద నేను డబ్బులు తీసుకోలేదు. రేపటి నుంచి స్టార్ట్. ఎవరికీ భయపడను. నెల్లూరు నగర నియోజకవర్గంలో వైకాపా నుంచి నేను తప్ప ఎవరూ పోటీ చేయరు'' అని అనిల్ వెల్లడించారు.

## మారేడుపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సూక్ష్మస్థాయిలో కూడా కార్యక్రమాలను రూపొందిస్తోందని, అధికారులు ప్రజలకు మరింత చేరువుగా వెళ్లేందుకు జగనన్న సురక్ష పథకాన్ని అమల్లోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం మారేడుపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ సాలాపు కనకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు లబ్ధిపత్రాలను అందజేశారు. ఇదే సమయంలో కొంతమంది తమకు ఇళ్ల పట్టాలు అందలేదని, సాంకేతిక కారణాల వల్ల కొన్ని పథకాలు తమకు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అమర్నాథ్ అధికారులను పిలిచి రేపటి నుంచి ప్రతి ఒక్క అధికారి సూక్ష్మస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పనిచేయాలని అర్హత ఉండి పథకాలు అందని వారు ఉండకూడదని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కరించడం, డ్రైనేజీవ్యవస్థను మెరుగుపరచడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకునిముందుకు వెళుతోందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు అందాలని, సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ అందించే ఆర్థిక సహాయం వెంటనే అందించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని, జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అందుకు నిదర్శనమే ఈ నవరత్నాలని అన్నారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నాళ్ళలో రాష్ట్రాన్ని పాలించిన ఏ ప్రభుత్వం అయినా ఇన్ని పథకాలను ప్రజలకు అందించిందా? అని ఆయన ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికర పరిష్కారం అందేలా చర్యలు చేపట్టాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద అందిన అర్జీలకు నాణ్యమైన, సంతృప్తికర పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

జగనన్నకు చెబుదాం, జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకం, ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు తదితర అంశాల్లో.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని ఈ సందర్భంగా సీఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, వివిధ జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమం కింద వచ్చిన వినతులకు అత్యంత నాణ్యతతో కూడిన పరిష్కారాలను అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. జిల్లాలో ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ల నిర్మాణాల పూర్తికి వారంవారం లక్ష్యాలను నిర్దేశించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషిచేయాలని ఆమె తెలిపారు. ప్రాధాన్యత భవన నిర్మాణాలలో జాప్యం లేకుండా పూర్తిచేసేందుకు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనులలో పురోగతి సాధించాలన్నారు. అదేవిధంగా రెండవ దశలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా చేపట్టిన రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాల సాధనకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. వీసీలో జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డి, సీపీవో పి.త్రినాథ్, డీఎం అండ్ హెచ్వో డా ఆర్.రమేష్, పీఆర్ ఎస్.ఈ ఎం.శ్రీనివాసుబీ సర్వే ఏడీ బి.లక్ష్మీనారాయణ, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు ఇతర

## పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, కాకినాడ ఆర్డీవో ఎన్.వి.వి. సత్యనారాయణ రూరల్ మండల పరిషత్ కార్యాలయం నందు బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో రెండు లక్షల 55 వేల 38 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కరప, కాకినాడ రూరల్ మండలాల్లో 264 పోలింగ్ కేంద్రాలు కలవని సదరు పోలింగ్ కేంద్రాలను బూత్ అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రూరల్ తహసీల్దార్ మురార్జీ, కరప తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 74 వార్డులో 'గడప గడప మన ప్రభుత్వం'



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న గడప గడప మన ప్రభుత్వం 74 వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజు వాక నియోజకవర్గం వైస్సార్ సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డిలు 74 వార్డు నెహ్రు. నగర్లో ఇంటి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందు తున్నాయా లేదా అని అడిగితెలుసుకున్నారు. అదే విధంగా సమస్యలను అడిగి తెలుసుకొని సచివాలయం సిబ్బందికి తెలియచేసి తక్షణమే పరిష్కారం చే యాలనీ ఆదేశాలు ఇచ్చారు. 24 లో జరగ బోయే ఎన్నికల్లో మళ్ళీ జగన్ మోహన్ రెడ్డికి అత్యధిక సంఖ్య లో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ నెలాఖరుకు మొత్తం భవన నిర్మాణాలు పూర్తి కావాలి



విజయనగరం: నాడు నేడు క్రింద చేపడుతున్న భవన నిర్మాణాలన్నీ వచ్చే సెప్టెంబర్ నెలాఖరుకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. శనివారం వెబెక్స్ ద్వారా ఎం.పి.డి.ఓ లు, ఎం.ఈ.ఓ లు, డి.ఈ లు, ఎ.ఈ లతో నాడు నేడు పనుల పురోగతి పై కలెక్టర్ మండల వారీగా సమీక్షించారు. గత సమీక్ష 15 రోజుల క్రితం జరిగిందని, ఈ 15 రోజుల్లో కొన్ని మండలాల్లో 50 శాతం కంటే తక్కువ పురోగతి కనపడుతోందని వారికి షో కాజ్ నోటీస్ జారీ చేస్తున్నామని అన్నారు. గత సమావేశంలో 77 స్టేజ్ మార్పులను లక్షయంగా నిర్ణయించగా 54 మాత్రమే స్టేజ్ మార్పులు జరిగాయని, తక్కువ చేసిన వారికి కారణా లతో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన భవనాలను జూన్ 30 నాటికి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రారంభించిన వెంటనే వినియోగించేలా ఉండాలన్నారు. మిగిలిన భవనాలు జులై 15 నాటికి తప్పకుండా స్టేజ్ మార్పు జరగాలన్నారు. నిధుల సమస్య లేదని, పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. లక్ష్యాలను సాధించని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గిరి ప్రదక్షిణలో ప్లాస్టిక్ వాడకం నిషేధం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని పేర్కొన్నారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు, తీర్థ పానీయాలు ప్లాస్టిక్ కలిగిన వస్తువుల్లో అందించరాదని, అందుకు మీ సహకారం అవసరమని పేర్కొన్నారు. జివిఎంసి దాదాపు 100 పాయింట్లలో తాగునీరు ఏర్పాట్లు, పలుచోట్ల వైద్య శిబిరాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రసాద వితరణ కౌంటర్లు, ఇతర పానీయాలు ప్లాస్టిక్ రహిత వస్తువులలో అందించాలని, మట్టితో తయారుచేసిన కుండల్లో మజ్జిగలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చోటా గిరి భక్తులకు తెలిసే విధంగా బ్లూ కలర్ కలిగిన బెలూన్ వద్ద తాగునీరు, గ్రీన్ కలర్ బెలూన్ వద్ద డస్ట్ బిన్, రెడ్ కలర్ బెలూన్ వద్ద వైద్య శిబిరం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని, చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దాదాపు 20 చోట్ల పిల్లలకు చేతి మణికట్టుపై ట్యాగ్ ను కట్టే ఏర్పాటు చేస్తామని, ట్యాగ్ పై మార్కర్ పెన్ తో తల్లి పేరు ఫోన్ నెంబర్ రాస్తారని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ లో భాగంగా జివిఎంసి యంత్రాంగానికి స్వచ్ఛంద సంస్థలు ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. స్వచ్ఛంద సంస్థలు తాము తెచ్చే ప్రసాదాన్ని సామాజిక బాధ్యతతో భక్తులకు అందించాలన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆహార పదార్థాలను గిరి ప్రదక్షిణలో వాహనాలలో తీసుకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించడం లేదని తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గిరి ప్రదక్షిణ 32 కిలోమీటర్ల పరిధిలో దగ్గరగా ఉన్న దుకాణాలలో నిషేదిత ప్లాస్టిక్ పై ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో దాడులు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, భారత వికాస్ పరిషత్ సెక్రటరీ పి.భాస్కరరావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


## అదీప్ రాజ్ చలవతో సుజాతనగర్ చెరువుగట్టు వీధి కాలనీ వాసులకు మోక్షం కలిగింది





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎట్టకేలకు ఎమ్మెల్యే అదీప్ రాజు చలవతో సుజాతనగర్ చెరువుగట్టు వీధి కాలనీ వాసులకు మోక్షం కలిగిందనే చెప్పాలి.ఎందుకంటే ఒకప్పుడు కాలనీ మధ్యలో ఉన్నటువంటి చెరువు కలకలలాడుతూ ఉండేది. అది కాలక్రమేనా చుట్టుపక్కల వారు అలాగే ఎక్కడెక్కడ నుంచి వచ్చిన వారు కూడా అన్యాక్రాంతంగా ఆక్రమించుకుంటూ ఎవరికి నచ్చిన వారు కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా చుట్టుపక్కల వారు చూస్తున్నారనేభావన మర్చిపోయి చెరువు గట్టు వీధి ఒక పబ్లా, మందుబాబులకు గంజాయి పరులకు నిలయంగా నిలిచింది.ఆడపిల్లలు ఆ వీధిని వెళ్లాలంటేనే భయం భయంగా ఉండేది.ఈ సమయంలో కాలనీ ప్రెసిడెంట్, సెక్రటరీ, మరియు ఇతర సిబ్బంది కలిసి ఎన్నోసార్లు పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం అలానే ఎమ్మెల్యేకి కూడా విన్నవించుకోవడం జరిగింది.ఈ క్రమంలో స్వయంగా ఎమ్మెల్యే అదీప్ రాజు ఆ వీధిని సందర్శించి ఈ చెరువు గట్టును జాగింగ్ ట్రాక్‌గా మారుస్తామని చెప్పేసి మాటిచ్చి విని వెంటనే జెసిబి, ప్రొక్లైనేర్ నీ పంపించి పనులను వేగవంతం చేశారు.ఇలా చేయడం వలన మందుబాబులు, గంజాయి వ్యసనానికి లోనైనటువంటి వారందరికీ కళ్లెంవేసినట్లయింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు అదీప్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షాకాలంలో విజృంభించే ఈ వ్యాధి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?



టైఫాయిడ్ లేదా ఎంటరిక్ ఫీవర్ అనే వ్యాధి కలుషిత నీరు, ఆహారం కారణంగా వ్యాపిస్తుంది. ప్రపంచంలో సగానికి పైగా టైఫాయిడ్ కేసులు భారత్‌లోనే నమోదవుతున్నాయి.

రాబోయే వర్షాకాలంలో అంటే జూలై నుంచి సెప్టెంబర్ మధ్య టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం దాదాపు కోటి 40 లక్షల టైఫాయిడ్ కేసులు దేశంలో నమోదవుతుండగా, అందులో 10-30 శాతం వరకు కేసులు మరణాలకు దారితీస్తున్నాయి.

**లక్షణాలు:** ఈ వ్యాధి సాల్మోనెల్లా టైఫి అనే ఒక సూక్ష్మ జీవి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించాక వ్యాధి లక్షణాలు కనిపించడానికి రెండు మూడు వారాల సమయం పట్టవచ్చు.

టైఫాయిడ్ లక్షణాలు అనేవి సాధారణ జ్వరం నుంచి తీవ్ర ఇన్ఫెక్షన్ అయ్యి, మరణానికి దారితీసే వరకు అనేక రకాలుగా ఉంటాయి.

**సాధారణంగా కనిపించే లక్షణాలు**

దీర్ఘకాలిక జ్వరం, కొన్ని సార్లు 103-104°F కూడా చేరుతుంది. జ్వరంతో పాటు తీవ్రమైన తలనొప్పి. నీరసం, అలసట, ఒళ్ళు నొప్పులు. వికారం లేక వాంతులు కలగడం. కడుపులో నొప్పి స్వల్పంగా మొదలయ్యి, కొన్నిసార్లు చాలా తీవ్రంగా ఉండవచ్చు. విరేచనాలు - కడుపు నొప్పితో పాటు ప్రతిరోజు కొన్నిసార్లు రావడం. ఆకలి లేకపోవడం లేదా కొద్దిగా తినగానే కడుపు నిండినట్లు అనిపించడం. శరీరంపైన గులాబీ రంగులో చిన్నచిన్న మచ్చలు. కొన్నిసార్లు పేగుల మీద పుండు అయ్యి, అది పగలడం వల్ల అపస్మారక స్థితికి చేరుకోవడం.

## రైతులు వ్యవసాయం చేసి భావితరాలను కాపాడాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం బీశెట్టి అప్పారావు కళ్యాణ మండపం వద్ద శనివారం రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, రైతులకువిత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు ఈ వర్షాకాలంలో వరి పంట వేసుకోవడానికి సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నారని ఈ విత్తనాలు నాణ్యమైనవని అన్నారు. ఈ విత్తనాలు వేసి రైతులు నష్టపోకుండా అధిక దిగుబడును సాధించవచ్చని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో తమ పాస్ పుస్తకాలు ఆధార్ కార్డుతో అనుసంధానించుకొని ప్రభుత్వం అందించే వివిధ పథకాలను పొందవచ్చని అన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తల ద్వారా ఒక అవగాహన సదస్సును నిర్వహిస్తామని త ద్వారా రైతులు పంటలో వచ్చే చీడపీడల నివారణ జాగ్రత్తలు గురించి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రపంచం మొత్తం ప్రతి మనిషి ఆహారమే తిని జీవించాలని కాబట్టి రైతులు వ్యవసాయం చేసి భావితరాలను కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది అన్నారు. రైతులు వరి పంటలు మాత్రమే కాకుండా ఆదాయ మార్గాల కోసం మిగిలిన కూరగాయల పంటలు, చిరుధాన్యాల పంటలను కూడా సాగు చేసి లాభాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ పి. ఏ.ఎస్. చైర్మన్ కాండ్రేగుల కృష్ణ అప్పారావు, విల్లూరి రాము, బిశెట్టి కృష్ణ అప్పారావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిల్పరశెట్టి బాబి, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, కొణతాల ఆది నాగేశ్వరరావు, పీలా అప్పారావు, కర్రి మోది నాయుడు, పొలిమేర శివఅప్పారావు, సన్యాసిరావు, పెట్ల నాగేశ్వరావు, కోటిపల్లి శ్రీను, కొణతాల పరదేశి నాయుడు,రేభక ఇంద్ర కుమార్, నందవరపు కుమార్, ఆడారి రవికుమార్, వ్యవసాయ శాఖ మల్ల శ్రీనివాస్ కర్రీ శివ గణేష్ మరియు అధిక సంఖ్యలో రైతులు రైతులు పాల్గొన్నారు.

## సి సి రోడ్లు, కాలువలకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ ప్రాంతంలోని మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని గాంధీనగర్లో జివిఎంసి నిధుల నుండి రూ.22 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సిసి కాలువలకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇప్పటికే ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరంలోని ఆరిలోవ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. గాంధీ నగర్ లో రూ.22 లక్షలు వెచ్చించి రోడ్లు, కాలువలు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేశారు. పనులు వెంటనే ప్రారంభించి నిర్ణయత సమయానికే అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ అప్పాజీ, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిడిఎంఎ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు వైద్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన 2వ జోన్, 10వ వార్డు రవీందర్ నగర్ పరిధిలోని సుందర్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించారు. హాస్పటలలో గల మౌలిక వసతుల వివరాలను డిఏంఓహెచ్ ను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ కు ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, పడకలు ఎన్ని ఉన్నాయి.., మందుల వివరాలు, చికిత్స అందించే విధానం, ఎంతమంది వైద్యులు, ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, డిఏంఓహెచ్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్.కిషోర్, డిపిఓ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వెబ్ సైట్ లో అభ్యర్థుల మార్కుల జాబితా

విజయనగరం: జిల్లా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుల భర్తీకి 28 డిసెంబర్ 2021 నోటిఫికేషన్ కు సంబంధించి జరిగిన రాతపరీక్షలో వచ్చిన మార్కులను తెలుసుకొనేందుకు పరీక్ష రాసిన అభ్యర్థులు జిల్లా వెబ్ సైట్ చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు తెలిపారు. జిల్లా వెబ్ సైట్ https://vizianagaram.ap.gov.inలో మార్కుల జాబితాలు ఉంచడం జరిగిందని పేర్కొన్నారు.

## పాస్‌పోర్టు పోయినది

**ఆర్యసోమయాజుల వెంకట అరుణ కుమార్ శర్మ అను నా పేరున గల ఇండియన్ పాస్‌పోర్టు నెంబరు V7818456,ఫైల్ నెంబరు VS1074020334322, విశాఖపట్నం పాస్ పోర్టు అథారిటీ వారిచే జారీ చేయబడినది జూన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో నేను ఇంటి నుండి మద్దిలపాలెం వెళ్లుచుండగా దారిలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో దయచేసి ఎంవీపీ జోన్ పోలీస్‌స్టేషన్లో అందజేయగలరు లేదా నా మొబైల్ నెంబరు 7045687895కు ఫోన్ చేసినచో నేను స్వయంగా వచ్చి తీసుకొనగలను.**

**ఇట్లు**

**ఆర్యసోమయాజుల వెంకట అరుణ కుమార్ శర్మ**


## పాఠకులకు హెచ్చరిక

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్: 8008767633

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633, 7981904385







## పితాపురం కాలనీ సమాచారం

త్వరలో వెలువడనున్న పితాపురం కాలనీ సమాచారం ప్రత్యేక సంచికలో స్థానికంగా ఉన్న దుకాణదారులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హోటళ్లు, వైద్యులు, న్యాయవాదులు, ఆసుపత్రులు, పురోహితులు, దేవాలయాలు, సంగీత పాఠశాలలు తదితర వివరములు అందించబడతాయి. ఈ సమాచారం పూర్తిగా ఉచితంగా ప్రచురించబడుతుంది.

మీ సంస్థకు లేదా దుకాణానికి సంబంధించిన వివరములు నమోదు చేసుకునేందుకు వాట్సాప్ ద్వారా 7013785256 నెంబరుకు మీ వివరములు/విజిటింగ్ కార్డు పంపించండి. ఈ ప్రత్యేక సంచికలో ప్రకటనల కొరకు మరియు ప్రతీరోజు పత్రిక కొరకు సుధాకర్ సెల్: 7981904385, తులసీరామ్: సెల్: 8186030813 నెంబర్లకు సంప్రదించండి.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక,
9-3-16, పితాపురం కాలనీ, విశాఖపట్నం-530003
ఫోన్ : 9393949345





VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.